జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 18, ఆగస్టు 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

- చంద్రబాబు హామీ ఇచ్చిన గంటల్లోనే ఆటో అందచేత

**గుడివాడ,మహానాడు:**

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట ఇస్తే కచ్చితంగా నెరవేరుస్తారని లబ్ధిదారుల్లో ఉన్న నమ్మకం మరోసారి ఆచరణలో నిరూపితమైంది. గుడివాడ పట్టణం రామబ్రహ్మం పార్కులోని అన్న

మిగతా.. 2లో



"తనది కాకపోతే ఢిల్లీదాకా దేకమన్నాట్ట వెనుకటికెవడో. ఐదేళ్లు ఏపీని వెలగబెట్టిన జగనన్న వ్యవహారం కూడా అలాగే ఉంది. ఆయన అధికారం వెలగబెట్టినప్పుడు ఆఫీసులో ఎన్ని లక్షల ఎగ్ పఫ్‌లు తిన్నారో తెలిస్తే, మీ పొట్ట నిజంగానే పగులుతుంది మరి. జగనన్న గద్దె దిగిన తర్వాత ఆ వివరాలు ఇప్పుడు సోషల్‌మీడియా కోడై కూస్తోంది. దానితో నెటిజన్లు జగనన్న ఎగ్ పఫ్‌ల కక్కుర్తిపై కామెడీ కామెంట్లు పెట్టి తెగ ర్యాగింగ్ చేస్తున్నారు."

# కక్కుర్తి విలాస్ కాఫీక్లబ్!

- జగనన్న పఫ్.. ఉఫ్
- జగన్ ఎగ్ పఫ్ బిల్లు మూడుకోట్లా?
- ఐదేళ్లలో 18,12,835 ఎగ్ పఫ్‌లు తిన్నారట
- రోజుకు 993 పఫ్‌లు తిన్న జగన్ ఆఫీసు
- ఖజానాకు 3 కోట్ల 62 లక్షలు కన్నం
- సీఎం హోదాలో పది కిలోమీటర్ల ప్రయాణానికీ హెలికాప్టర్
- పదవి పోయిన తర్వాత ఇండిగోలో ఆర్డినరీ క్లాసు జర్నీ
- జగన్ కక్కుర్తిపై సోషల్‌మీడియా ర్యాగింగ్
- జగనన్న వెరీ 'గుడ్డు' అంటూ వెక్కిరింపు

(మార్తి సుబ్రహ్మణ్యం)

మహేష్ బాబు పోకిరీ సినిమా చూశారా? అందులో రైల్వే స్టేషన్ సీన్ డైలాగు గుర్తుందా? మీ ఫ్యామిలీ ఫ్యామిలీ ఉప్మాతిని బతుకుందా అంటాడు మహేష్. ఏపీలో సేమ్ టు సేమ్ డైలాగ్. కాకపోతే కొద్దిగా ఛేంజ్. జగనన్న క్యాంపు ఆఫీసు అంతా ఐదేళ్లపాటు, ఎగ్ పఫ్‌లు తిని బతికేసిందిట. అవును ఇది నిజంగా నిఝం.

తనది కాకపోతే ఢిల్లీదాకా దేకమన్నాట్ట వెనుకటికెవడో. ఐదేళ్లు ఏపీని వెలగబెట్టిన జగనన్న వ్యవహారం కూడా అలాగే ఉంది. ఆయన అధికారం వెలగబెట్టినప్పుడు ఆఫీసులో ఎన్ని లక్షల ఎగ్ పఫ్‌లు తిన్నారో తెలిస్తే, మీ పొట్ట నిజంగానే పగులుతుంది మరి. జగనన్న గద్దె దిగిన తర్వాత ఆ వివరాలు ఇప్పుడు సోషల్‌మీడియా కోడై కూస్తోంది. దానితో నెటిజన్లు జగనన్న ఎగ్ పఫ్‌ల కక్కుర్తిపై కామెడీ కామెంట్లు పెట్టి తెగ ర్యాగింగ్ చేస్తున్నారు.

జగనన్న ఐదేళ్ల పాలనలో చేతికి ఎముకలేకుండా ఖర్చు చేసి, ఖజానాను నాకించేశారన్నది ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. దానితో తుంగభద్ర గేట్లకు గ్రీజు పెట్టే డబ్బులకూ గతిలేకుండా పోయింది.

మిగతా.. 2లో





# ఢిల్లీలో బాబు బిజీ బిజీ

**ఢిల్లీ,మహానాడు:**

రెండురోజుల ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు బిజీ బిజీగా గడిపారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు, బ్యాంకు రుణాల రీషెడ్యూల్, వెనుకబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు చెప్పాయి. కాగా చంద్రబాబు పర్యటనలో ఆయన వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు, కనకమేడల రవీందర్ ఉన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు కార్యాలయాన్ని సందర్శించారు.



## ధవళేశ్వరం-పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు

# ఆఫీస్‌లో రికార్డులు దగ్ధం!

- సీఎం ఆదేశించినా తీరుమారని అధికారులు!
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం

**రాజమహేంద్రవరం, మహానాడు:**

ధవళేశ్వరం-పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఆఫీస్ లో కొన్ని రికార్డులు దగ్ధమయ్యాయి. ఈ సమాచారం తెలుసుకున్న రూరల్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం హుటాహుటిన కలెక్టర్ కి, ఎస్పీకి సమాచారం అందించారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ అధికారిని, సిబ్బందిని విచారించి దగ్ధమైన ప్రదేశాన్ని, అక్కడ పడిన కొన్ని దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ

మిగతా.. 2లో





## ప్రధాన నగరాలకు ఎయిర్ కనెక్టివిటీ అభివృద్ధికి కృషి

- సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

**న్యూఢిల్లీ, మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని శనివారం ఢిల్లీలోని కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యాలయంలో కలవడం చాలా ఆనందంగా ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి చంద్రబాబుని ఘనంగా సత్కరించి, మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని విమానాశ్రయాల అభివృద్ధి, ప్రధాన నగరాలకు ఎయిర్ కనెక్టివిటీ అభివృద్ధి చేయడంపై అధికారులు,

మిగతా.. 2లో



02

టీటీడీ పరిపాలన భవనంలో అగ్ని ప్రమాద ఘటన



08

వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి ఆళ్ళ నాని రాజీనామా!




04

ఆడు మగాడ్రా బుజ్జా!



04

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియెట్‌లో కోవర్ట్ ఆపరేషన్?





# దటీజ్ లోకేష్

- సమస్య పరిష్కారం కాకుండానే అయినట్లు మెసేజ్
- క్షమాపణలు చెప్పిన మంత్రి నారా లోకేష్
- ఆధునిక రాజకీయాల్లో తొలి మార్పు

(అన్వేష్)

సహజంగా రాజకీయనాయకులు తాము చేయని పనులను సైతం చేసినట్లు ప్రచారం చేసుకుంటారు. మరొకరు చేసిన పనులను

మిగతా.. 2లో



2 లక్షల లోపు రైతు రుణాలన్నింటిని

# మాఫీ చేశాం..

- ఇప్పటివరకు 22,37,848 ఖాతాలకు 17933.19 కోట్ల నిధులు విడుదల చేసాం :
- ఏదేని కారణాల వల్ల 2 లక్షలలోపు ఉన్న రుణం మాఫీ కానీ ఖాతాదారుల వివరాలు సేకరించి, పోర్టల్ లో అప్ లోడ్ చేసేందుకు వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీ
- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన మొదటి పంటకాలంలోపే 26,140.13 కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు పెట్టాం
- గత ప్రభుత్వం పెట్టిన రైతుబంధు బకాయిలు, డ్రిప్ ఇరిగేషన్ ఆయిల్ పాం రైతులు, కంపెనీలకు పెట్టిన బకాయిలు, పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ బకాయిలు చెల్లించాం
- మాది చేతల ప్రభుత్వం, దిగజారుడు రాజకీయాలు మాకు రావు
- తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

3 లో

## రేవంత్ రెడ్డిది నోరా మోరా..

- వస్తవా? పోదామా... రేవంత్ రెడ్డి?
- ప్లేసు, డేటు, టైము నువ్వే చెప్పు
- ఏ జిల్లాకు పోదాం, ఏ నియోజకవర్గానికి పోదాం
- పరిపాలనలో ఫ్లాప్... తొండి చేయడంలో తోపు.. బూతులు మాట్లాడంలో టాపు
- తప్పు అయ్యింది అని క్షమాపణ అడుగు
- దమ్ముంటే రుణమాఫీ మీద శ్వేత పత్రం విడుదల చేయండి.
- తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు



4 లో

## కలిచివేసే హృదయ విదారక దృశ్యం

**హైదరాబాద్,మహానాడు:**

ఉదయాన్నే తల్లిదండ్రులకు టాటా చెప్పి ఆనందంగా స్కూల్కు బయలుదేరిన ఓ విద్యార్థిని కాసేపటికే మృత్యు ఒడికి చేరుకుంది. రోడ్డు ప్రమాదంలో ఆ చిన్నారి చెయ్యి నిర్జీవంగా వేలాడుతున్న ఫొటో అందరినీ కలచివేస్తోంది. హైదరాబాద్ హబ్సిగూడలో వెనక నుంచి కంటైనర్ ఢీకొట్టడంతో, ఓ ఆటో ముందు వెళ్తున్న బస్సు కిందకి చొచ్చుకెళ్లింది. దీంతో ఆటోలో ఉన్న టెన్త్ విద్యార్థిని సాత్విక అక్కడికక్కడే దుర్మరణం పాలైంది.



2

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 18, ఆగస్టు 2024

# టీటీడీ పరిపాలన భవనంలో అగ్ని ప్రమాద ఘటన

- అగ్ని ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీవీ అండ్ ఎస్ వో శ్రీధర్
- పలు ఆలయాల రోడ్లకు సంబంధించిన ఫైల్స్ దగ్ధమైనట్లు గుర్తింపు

**తిరుపతి,మహానాడు:**


టీటీడీ పరిపాలనా భవనంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో టీటీడీ పరిధిలోని స్థానిక ఆలయాలకు సంబంధించిన ఇంజినీరింగ్ దస్త్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాద ఘటనపై అధికారులకు నాగార్జున అనే ఉద్యోగి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే మంటలను సిబ్బంది ఆర్పివేశారు

కాగా, అసిస్టెంట్ ఇంజినీర్ భాస్కర్ ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందేనా? లేదా ఏమైనా కుట్రకోణం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఇక, అగ్ని ప్రమాదం జరిగిన టీటీడీ



పరిపాలన భవనం ఇంజనీరింగ్ సెక్షన్‌ను సీవీ అండ్ ఎస్వో శ్రీధర్ పరిశీలించారు.

పలు ఆలయాలకు సంబంధించి రోడ్లకు సంబంధించి ఫైల్స్ దగ్ధమైనట్టు గుర్తించామన్నారు. ఈ ఫైలింగ్ ఉన్నందున డేటా మొత్తం సేఫ్‌గా ఉంటుందని అంటున్నారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగింది అనే విషయంపై శ్రీధర్విచారణ కొనసాగిస్తున్నారు.



Lokesh Nara @naralokesh · 5h

Dear @RISHIK25941244, please accept my apologies on behalf of the dept. My team will have a word with the concerned authorities and resolve this issue at the earliest. I will keep you posted!

RISHIK @RISHIK25941244 · 6h

ప్రజా దర్బార్ లో సమస్య గురించి చెప్పాక పరిష్కారం చేస్తాం అని proceedings ఇచ్చారు. August 9th redresssed ani ichesaru. But still problem not solved. సమస్య పరిష్కరించకుండానే పరిష్కరించిన...

To :-
Action : Redressed
Redressed
Date : 09-08-2024 07:36:46 PM
From : ABISHEK
To : Collector & District Magistrate, Kurnool
Action : Registered
విషయము: Collector &

# దటీజ్ లోకేష్

(మొదటిపేజీ తరువాయి..)

కూడా నిస్సిగ్గుగా తమ ఖాతాలో వేసుకునేందుకు ఏమాత్రం ఇబ్బందిపడరు. కానీ ఏపీలో యువమంత్రి లోకేష్ మాత్రం.. సమస్య పరిష్కారం కాకపోయినా అయినట్లు బాధితుడికి అధికారులు మెసేజ్ పెట్టినందుకు, తనను క్షమించాలంటూ పెద్దమనసుతో బహిరంగంగా ట్వీట్ చేశారు. రాజకీయాల్లో ఇదో కొత్తదనం. చిన్నవాడైనా పెద్దమనసుతో జరిగిన తప్పును అంగీకరించడమే కాకుండా, క్షమాపణ కూడా కోరడం ఆధునిక రాజకీయాల్లో కనిపించిన తొలి మార్పు.

ఏపీలో మురుగునీటి సమస్యపై ప్రజాదర్బార్లో ఫిర్యాదు చేస్తే.. పరిష్కారం కాకుండానే అయినట్లు అధికారులు మెసేజ్ పంపినట్లు ఓ వ్యక్తి ట్వీట్ చేశారు. దీనికి మంత్రి నారా లోకేశ్ స్పందించారు. డిపార్ట్మెంట్ తరఫున ఆయన క్షమాపణలు చెప్పారు. త్వరలోనే తన టీమ్ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వేగంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

# పోలవరం పాపం చంద్రబాబుదే.. చర్చకు సిద్ధమా?

- మాజీ మంత్రి అంబటి రాంబాబు సవాల్

**తాడేపల్లి,**

పోలవరం ప్రాజెక్టు పనుల్లో జాప్యం పాపం ముమ్మాటికీ చంద్రబాబుదే అని, దమ్ముంటే దానిపై చర్చకు రావాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు సవాల్ చేశారు. చంద్రబాబు తప్పిదం వల్లనే డయాఫ్రమ్ వాల్ పోయిందన్న ఆయన, దాని వల్లే పోలవరం ప్రాజెక్టు పనులు ఆలస్యమయ్యాయని వెల్లడించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు పనులను ప్రొటోకాల్ ప్రకారం చేయలేదన్న ఆయన, ఇదే విషయాన్ని అంతర్జాతీయ నిపుణుల బృందం కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు.

2019లో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రాజెక్టు పనులన్నీ గాడిలో పడ్డాయన్న ఆయన, వరదను మళ్లించేలా స్పిల్‌వే, స్పిల్ ఛానల్‌ను పూర్తి చేశామని ఎగువ కాఫర్ డ్యామ్‌నూ వేగంగా పూర్తి చేసి, దాని ద్వారా గోదావరి ప్రవాహాన్ని స్పిల్‌వే మీదుగా మళ్లించామని చెప్పారు. ఇంకా దిగువ కాఫర్ డ్యామ్‌లో కోతకు గురైన ప్రాంతాన్ని జియో బ్యాగ్‌లలో ఇసుక నింపి పూడ్చేశామని, 2023 ఫిబ్రవరి నాటికి దిగువ కాఫర్ డ్యామ్‌నూ పూర్తి చేశామని వివరించారు. ప్రొటోకాల్ ప్రకారం పనులు చేయడం వల్ల, అవన్నీ పటిష్టంగా ఉన్నాయని, ఇదే విషయాన్ని అంతర్జాతీయ నిపుణుల కమిటీ కూడా వెల్లడించిందని చెప్పారు.

పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి, తామే నిర్మిస్తామని కేంద్రం విభజన చట్టంలో స్పష్టం చేసినా, చంద్రబాబు కావాలని నిర్మాణ బాధ్యతలు తీసుకుని, అస్తవ్యస్తంగా పనులు చేశారని అంబటి రాంబాబు ఆక్షేపించారు. కేవలం చంద్రబాబు తప్పిదం, ఆయన అవినీతి, అవగాహన రాహిత్యం వల్లనే డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని, దీని వల్ల ప్రాజెక్టు పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని, ఆ కారణంగా ప్రాజెక్టు వ్యయం కూడా గణనీయంగా పెరిగిందని స్పష్టం చేశారు.

ఆ నేపథ్యంలో ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకుపోవాలన్న దానిపై గత ప్రభుత్వంలో సీఎంవైయస్ జగన్, అప్పటి కేంద్ర మంత్రితో మాట్లాడి, అంతర్జాతీయ ఎక్స్‌పర్ట్ ప్యానల్ తయారు చేశారని.. అందులో ఇద్దరు కెనెడాకు చెందిన వారు కాగా, మరో ఇద్దరు అమెరికన్లని చెప్పారు. ఆ నిపుణుల కమిటీ ఈనెల 12న కేంద్ర జల సంఘాని (సీడబ్ల్యూసీ)కి నివేదిక ఇచ్చిందని తెలిపారు.

నిపుణుల బృందం నివేదిక చాలా స్పష్టంగా ఉందన్న మాజీ మంత్రి (దాన్ని మీడియాకు చూపుతూ), అందులో వివరాలు ప్రస్తావించారు.

'నదిని డైవర్ట్ చేసి మాత్రమే మీరు డయాఫ్రమ్ వాల్ కట్టాలి అనేది అనేక సందర్భాల్లో చెప్పాం. మేం చెప్పిందే నిజమైంది. అదే మాట ఇప్పుడు నిపుణుల కమిటీ చెప్పింది. చంద్రబాబు 2014లో సీఎం అయి 2016లో పనులు ప్రారంభించారు, 2016 డిసెంబర్‌లో స్పిల్‌వే ప్రారంభించారు. దాన్ని పూర్తి చేసి, నదిని మళ్లించి, ఆ తర్వాత కాఫర్ డ్యామ్‌ల వరకు వెళ్ళాలి. కానీ చంద్రబాబు అన్నింటి పనులు ఒకేసారి మొదలుపెట్టి తప్పు చేశారు'.

'ఏక కాలంలో కాఫర్ డ్యామ్, ఈసీఆర్‌ఎఫ్ (ఎర్త్ కమ్ రాక్ ఫిల్లింగ్) డ్యామ్ పనులు కూడా ప్రారంభించారని నిపుణుల కమిటీ కూడా తేల్చింది. ఇది పెద్ద తప్పిదం. అలా చేయకూడదు. స్పిల్‌వే పూర్తిచేసిన తర్వాత మాత్రమే డయాఫ్రమ్ వాల్ పనులు ప్రారంభించాలి. కానీ, డబ్బులు మిగుల్చుకోవడం, సొంత కాంట్రాక్టర్ల ద్వారా కమీషన్లు కాజేయడమే లక్ష్యంగా చంద్రబాబు పని చేశారు. పోలవరం ప్రాజెక్టు పనుల్లో అంతర్జాతీయ నిపుణుల కమిటీ అన్ని విషయాలను క్లియర్‌గా ప్రస్తావించింది'..

అంటూ, వరసగా ఆ స్లైడ్స్ చూపుతూ, అంబటి రాంబాబు అన్నీ వివరించారు.

2018లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే డయాఫ్రమ్ వాల్ పూర్తై, మరోవైపు కాఫర్ డ్యామ్ పూర్తికాక ముందే వరద వచ్చి డయాఫ్రమ్ వాల్ మీద ప్రవహించింది. అప్పుడు ఆ వాల్ దెబ్బ తిన్నా, దాన్ని మరమ్మతు చేయకుండా, దానిపైనే కాఫర్ డ్యామ్ నిర్మాణం చేశారు. దీంతో ఇప్పుడు భయంకరమైన సీపేజ్ (ఊటనీరు) వస్తోంది. ఇదే విషయాన్ని



అంతర్జాతీయ నిపుణుల కమిటీ కూడా చెప్పింది. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇంత అలసత్వమా?. అన్న ఆయన, జెట్ గ్రౌటింగ్‌లనూ సరిదిద్దకుండా పనులు కొనసాగించడం పెద్ద తప్పని రిపోర్ట్ తేల్చిందని తెలిపారు.

జెట్ గ్రౌటింగ్ వాల్ 200 నుంచి 260 మీటర్ల మధ్య దెబ్బ తిన్నా దాని సామర్థ్యాన్ని పరీక్షించకుండానే, 2018 డిసెంబర్‌లో ఎగువ కాఫర్ డ్యామ్ పనులు చేపట్టడంపై నిపుణుల కమిటీ విస్మయం వ్యక్తం చేసిందని మాజీ మంత్రి తెలిపారు.

ఇంకా, 2018 నుంచే వరద ప్రవహించడం వల్ల ప్రధాన డ్యామ్ గ్యాప్–2లో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదని కమిటీ స్పష్టంగా చెప్పిందని గుర్తు చేసిన ఆయన, చివరకు పోలవరం నిర్వాసితుల ఫిర్యాదుపై ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) కొన్ని నిర్ణయాలు తీసుకుంటే వాటినీ జగన్‌గారికి ముడి పెట్టాలని చూశారని ఆక్షేపించారు.

ప్రధానడ్యామ్ నిర్మాణ ప్రాంతం మరింత కోతకు గురి కాకుండా 2020 వరదల తర్వాత అక్కడ రక్షణ చర్యలు చేపట్టిందని రిపోర్ట్‌లో పేర్కొన్నారన్న ఆయన, జగన్‌గారి హయాంలోనే స్పిల్‌వే పూర్తి చేసి ప్రవాహాన్ని మళ్లించారని, ఆ తర్వాత అప్పర్ కాఫర్ డ్యామ్ పూర్తి చేశారని వెల్లడించారు. ఇంకా చంద్రబాబు ప్రభుత్వం వదిలేసిన గ్యాప్‌లను సమర్థవంతంగా పూర్తి చేసిన ఘనత జగన్‌ది అన్న ఆయన, లోయర్ కాఫర్ డ్యామ్‌లో అగాధాలను పూర్తి చేయడానికి చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు.

ఎగువ కాఫర్ డ్యామ్, దిగువ కాఫర్ డ్యామ్‌లను రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా ప్రయత్నించిందని నిపుణుల కమిటీ నివేదికలో పేర్కొందన్న మాజీ మంత్రి, కాఫర్‌డ్యామ్ ఎత్తు 42.5 మీటర్లకు పెంచడం గొప్ప ప్రయత్నమన్న కమిటీ, ఆ పనులు పూర్తి చేయడంపై ప్రశంసించిందని వివరించారు.

'నేను ఇరిగేషన్ మంత్రిగా చాలా వరకు స్టడీ చేశాను. ఈ రిపోర్ట్‌పై నేను చర్చకు సిద్ధం. మరి చంద్రబాబుగారు మీరు సిద్ధమా?. అందుకు మీరు సుముఖంగా లేకపోతే, మీ ఇరిగేషన్ మంత్రి రామానాయుడునైనా పంపండి' అని అంబటి రాంబాబు సవాల్ చేశారు.

చంద్రబాబు వ్యూహాత్మక తప్పిదం వల్లనే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని, దీని వల్ల కొన్ని లక్షల కోట్ల విలువైన కాలం కూడా పోయిందని, కేంద్రం, రాష్ట్రం దీన్ని తెలుసుకుని, ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు.

పోలవరం పాపం ముమ్మాటికి చంద్రబాబుదే అన్న మాజీ మంత్రి, ఇప్పటికైనా ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పని చేశాకే.. చంద్రబాబు కానీ, రామానాయుడు కానీ చర్చకు రావాలని తేల్చి చెప్పారు.

మంత్రి రామానాయుడు ఇకనైనా పోలవరం ప్రాజెక్టుపై స్టడీ చేయాలని, అప్పుడే చర్చకు రావాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. అన్నీ సరి చేసి మూడేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేసే అవకాశం వారికి వచ్చిందన్న ఆయన, ఇకనైనా దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన కాగితాలు దగ్ధం చేశా రని దుష్ప్రచారం చేస్తున్నారని, ఇప్పుడైనా అలాంటివి మానాలని అన్నారు. ప్రజలు ఎల్లకాలం అబద్ధాలు నమ్మరన్న మాజీ మంత్రి, సూపర్ సిక్స్ అమలు చేయకపోవడం వల్ల జరిగే నష్టం గురించి ప్రస్తావించకుండా, అన్న క్యాంటీన్ల గురించి గొప్పగా చెప్పుకుంటు న్నారని ఆక్షేపించారు.

# మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి..)

క్యాంటీన్ను ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కృష్ణా జిల్లా గుడివాడ మండలం వలివర్తిపాడుకు చెందిన ఆటో డ్రైవర్ రేమల్లి రజినీకాంత్ మాట్లాడించగా ఆటో నడుపుతూ తన ఇద్దరు పిల్లలనూ ఉన్నత విద్య చదివిస్తున్నానని తెలిపారు. అతని కొడుకు రవితేజ మాట్లాడుతూ తాను ఇంజినీరింగ్ పూర్తి చేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ తన చెల్లి బీడీఎస్ చదువుకు చేదోడుగా నిలుస్తున్నానని చెప్పారు.

ఈ క్రమంలో ఆడపిల్ల చదువు కష్టం కాకూడదని, రజినీకాంత్‌కు విద్యుత్‌తో నడిచే ఆటో సమకూరుస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు గంటల వ్యవధిలో రూ.3.9 లక్షల విలువైన ఎలక్ట్రిక్ ఆటోను అందించారు. కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలతో ఆర్టీవో నిమ్మగడ్డ శ్రీనివాస్ గురువారం రాత్రి 'అపే ఈసిటీ' ఆటో తీసుకురాగా గుడివాడ మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు రజినీకాంత్‌కు ఆటో తాళాలు అందజేశారు.

### చంద్రబాబుకు రుణపడి ఉంటాం: ఆటో డ్రైవర్ రజినీకాంత్



'నా జీవితంలో చాలా మంది నేతలను చూశాను. కానీ చంద్రబాబు లాంటి నేతను ఎన్నడూ ఇంత దగ్గరగా చూడలేదు. ఆయన రుణం తీర్చుకోలేము. ఆయన చేసిన మేలును మా కుటుంబం ఎప్పుడూ మరచిపోదు. గంటల వ్యవధిలో ఎలక్ట్రిక్ ఆటో సమకూర్చడం నమ్మలేకపోతున్నాను' అని రజినీ కాంత్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ధవళేశ్వరం-పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఆఫీస్‌లో రికార్డులు దగ్ధం!

(మొదటిపేజీ తరువాయి..)

ఇటీవల మదన పల్లిలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చూడా లని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చిన ప్పటికీ కొన్నిచోట్ల అధికారుల తీరు మారలేదని మండి పడ్డారు. గత ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు కార్యాలయాల్లో పాతుకుపోయి ఉండడం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, దీనిపై వెంటనే పూర్తి విచారణ చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డులు దగ్ధం చేయడానికి ఏవైనా అనుమతులు తీసుకున్నారా లేదా అనేదానిపై విచారణ చేయాలని, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ సంబంధించిన అన్ని రికార్డులు సరిగా ఉన్నాయో లేదో ఒకసారి పరిశీలించాల్సి ఉందన్నారు. రికార్డులు దగ్ధం చేసిన స్వీపర్ అందుబాటులో లేకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ(టీడీపీ)రూరల్



మండల అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, కడియం ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, పార్టీ కడియం మండల అధ్యక్షుడు వెలుగుబంటి రఘురాం, పందూరి అప్పారావు, పెన్నింటి ఏకబాబు, తలారి మూర్తి, ఆళ్ల ఆనందరావు, దొడ్డి బాబ్జి, నాళ్ల రమేష్, ఆళ్ల విటల్, కరణం రామారావు, కొడమంచిలి సూర్య, కింతాడ శివశంకర్, పలివేల వినోద్, తలారి రాజు, పోలిరెడ్డి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన నగరాలకు ఎయిర్ కనెక్టివిటీ అభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి..)

సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా సమీక్షించాం.

కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ప్రస్తుతం వాడకంలో ఉన్న విమానాశ్రయాల టెర్మినల్ సామర్థ్యం పెంపు వంటి అంశాలపైన క్షుణ్ణంగా చర్చించాం. అదేవిధంగా రాష్ట్రంలో హెలికాప్టర్, ఇతర సేవలు అభివృద్ధిపైనా, వ్యవసాయం, వాణిజ్య రంగాలలో డ్రోన్ వినియోగంపై చర్చించాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో విమానయాన శాఖ ముఖ్య భూమిక పోషిస్తుంది.. అందుకు కావలసిన పూర్తి సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నాం. దేశ అభివృద్ధికి పౌర విమానయాన రంగం ఎలా ఉపయోగపడుతుంది.. ప్రపంచంలో విమానయాన శాఖకు ఉన్న అవకాశాల్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అన్న అంశాలపై చంద్రబాబునాయుడు ఇచ్చిన సలహాలు మాకు, మా అధికారులకు, సహచర సభ్యులకు ఎంతగానో ఉపయోగపడతాయి.... ప్రత్యేకంగా మా వద్దకు విచ్చేసి వారి పరిపాలన అనుభవాలను పంచుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు.

# కక్కుర్తి విలాస్ కాఫీక్లబ్!

(మొదటిపేజీ తరువాయి..)

తెలంగాణ–కర్నాటక–ఆంధ్రాలు ఆ ప్రాజెక్టు నిర్వహణకు తలా ఇంత వాటా వేసుకోవాలన్న నిబంధన అమలులో ఉంది. అయితే మన రాష్ట్రాన్ని వెలిగించిన జగనన్న దానికి నయాపైసా విదిల్చలేదట. ఇక పక్కరాష్ట్రాలేమో ఎన్నికల బిజీలో పడి దాని సంగతి మర్చిపోయాయట. ఆ పాపమే మొన్న గేటు కొట్టుకుపోవడానికి అసలు కారణమట. ఆ కథ వేరు.

సీన్ కట్ చేస్తే.. జగనన్న గద్దె దిగిన తర్వాత ఆయన తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ నిర్మించిన ఇనుపకంచెలు బయట కొచ్చాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రగతిభవన్ చుట్టూ నిర్మించిన ఇనుపకంచెలు కూడా, ఈర్ష్యపడే స్థాయిలో వాటిని నిర్మించిన వైనం చూసి తాడేపల్లి పేదలు నోరెళ్లబెట్టారు. కిమ్ కూడా ఈ రేంజ్‌లో సెక్యూరిటీలో పెట్టుకోలేదంటే నమ్మండి!

ఇప్పుడు లేటెస్టుగా.. ఐదేళ్లు సీఎంగా ఉన్న జగనన్న ఆఫీసు, కేవలం ఒక్క ఎగ్ పఫ్ కోసమే 3 కోట్ల 62 లక్షల 56 వేల 700 రూపాయలు ఖర్చు పెట్టిందన్న వార్త, కోళ్లను సైతం నోరెళ్లబెట్టేలా చేసింది. ఆ ప్రకారంగా ఏడాదికి 72 లక్షల 51 వేల 340 రూపాయల ఎగ్ పఫ్‌లు తిన్నట్లు అర్ధమవుతుంది. రోజుకు 993, గంటకు 41 ఎగ్‌పఫ్‌లు తిన్నారన్న మాట. అంటే మొత్తం ఐదేళ్లలో తాడేపల్లి ప్యాలెస్ జగనన్న జనులు, 18లక్షల 12 వేల 835 ఎగ్ పఫ్‌లు తిన్నట్లు తేలింది.

ఒక్క ఎగ్ పఫ్‌లే ఇన్ని లక్షలు తిన్నారంటే.. ఇక వెజ్ పఫ్‌లు, కేకులు, చికెన్ బిర్యానీలు, మటన్ బిర్యానీలకు ఎన్ని కోట్లరూపాయలు నాకేశారన్నది ప్రశ్న. అసలు వాళ్లది కడుపా? కంభంపాటి చెరువా? అన్నది నెటిజన్ల సందేహం. అసలు ఆ బేకరీ వాడికి అన్నేసి డబ్బులు తగలేసేబదులు.. ఎంచక్కా ప్యాలెస్‌లోనే ఒక కోళ్లఫారం పెట్టుకుంటే గుడ్లకు గుడ్లు–చికెన్‌కు చికెనూ వచ్చేది కదా?! ఈ తిండిని చూసిన వాళ్లు, జగన్ వెరీ 'గుడ్డు'.. జగనన్నా పఫ్‌ను భలే ఉఫ్ చేశావే అంటున్నారు.

ఈ లెక్కలు.. ఈ దయ్యపు తిండి చూసి.. జగనన్న పరివారం ఏమైనా కరువు ప్రాంతాలయిన సోమాలియా, కాంబోడియా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిందా అన్నది మరో డౌటనుమానం. జనం సొమ్మును ఇంత తేరగా నాకేసిన జగన్ ప్యాలెస్‌ను చూసి ఒక బకాసురుడు.. ఇంకో ఘటోత్కజుడు, మరో హిడింబి, భీముడు, వృకోదరుడు కూడా, వారి దయ్యపుతిండిని చూసి నిలువుగుడ్లేసుకుంటారేమో! దీన్ని బట్టి సదరు బేకరీ ఓనరు, ఈపాటికి ఓ నాలుగైదు అపార్టుమెంట్లు, ఓ పది పదిహేను




ఎకరాల భూమి కొన్నా హాశ్చర్యపోనక్కర్లేదు.

సీన్ కట్ చేస్తే.. జగన్ సతీసమేతంగా ఇండిగో విమానంలో సామాన్య ప్రయాణీకుల మాదిరి, జనరల్ క్లాసులో ప్రయాణిస్తున్న ఫొటో ఒకటి సోషల్‌మీడియాలో యమా వైరల్ అవుతోంది. ఆ ఫొటోను చూసిన నెటిజన్లు తమ చేతిని తామే గిల్లుకున్నారట. నిజమా? మార్ఫింగా? అని కళ్లు పత్తికాయలు చేసి మరీ చూశారట. చివరాఖరకు అది నిజమేనని తేలింది.

అసలు అధికారంలో ఉండగా పది కిలోమీటర్ల దూరానికే హెలికాప్టరు వాడి , జనం సొమ్మును స్ట్రాతో పీల్చేసిన మన జగనన్నేంటి?.. విమానంలో వదినమ్మతో ఆర్డినరీ క్లాసులో జర్నీ చేయడమేమిటి? జనం సొమ్ముతో స్పెషల్ ఫ్లైట్లలో తెగ తిరిగి, వదినమ్మను హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులో డ్రాప్ చేసి, మళ్లీ అదే విమానంలో గన్నవరం వచ్చిన జగనన్నేంటి.. అలా సగటు మనిషి లెక్క విమానంలో ప్రయాణించడమేమిటన్న ప్రశ్నల వర్షం కురుస్తోంది.




ఐదేళ్లు జనం సొమ్మును తేనెతో నాకేసి, పది తరాలకు సరిపడా సంపాదించుకున్న జగనన్నకు ఈ ఖర్మేంటి? గంటకు ఓ ఐదు లక్షలు పడేస్తే హైదరాబాద్ తీసుకువెళ్లేందుకు ఎన్ని హెలికాప్టర్లు లేవు? ఎందుకీ దరిద్రం? ఆ లిక్కరు సొమ్ము, శాండు మనీ అంతా ఏమైనట్లు? అంటే తనది కాకపోతే ఢిల్లీదాకా దేకమన్నట్లు.. తన సొమ్మయితే శుక్రవారం. మంది సొమ్మయితే మంగళవారమా? ఇంత కక్కుర్తి విలాస్ కాఫీక్లబ్ ఏంటి? అంటూ నెటిజన్లు తెగ ర్యాంగింగ్ చేస్తున్నారు.

ఫాపం.. మన అభినవ కర్ణుడు, దానశీలి జగనన్నను అట్ల ర్యాంగిగ్ చేయమాకండయ్యా! ఎంతైనా సొంత సొమ్ము సొంత సొమ్మే.. మంది సొమ్ము మంది సొమ్మే కదా?!.. అర్ధం చేసుకోరూ..?!

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 18, ఆగస్టు 2024

# లోకేష్ ఏం చేస్తున్నాడు? రెడ్ బుక్ ఏమైంది?



బెయిల్ కూడా లేకుండా నెల్లూరు జిల్లా జైల్లో మగ్గుతున్న పిల్లిని అడిగితే చెప్తాడు..

60 రోజులుగా పరారీలో ఉంటూ రోజుకో చోటు మారుతూ రోడ్డు ప్రక్కన దాబా హొటళ్లలో నులక మంచాలా మీద పడుకుంటూ తప్పించుకుతిరుగుతున్న వాళ్ళ తమ్ముడు ఇంకా బాగా చెప్తాడు లోకేష్ ఎం చేస్తున్నాడో..

ఇంటికి మీదకి వచ్చిన జోగి చెప్తాడు నైట్ నిద్ర పోయాడో లేదో..

గత ప్రభుత్వానికి కొమ్ము కాసి అవినీతిలో భాగం అయినా సెంట్రల్ సర్వీస్ అధికారులు ఫోన్లు ఆపేసి, ఉత్తర భారతంలో బిక్కు బిక్కు మంటూ బ్రతుకున్న వాళ్ళని అడిగితే లోకేష్ సంగతి సూపర్ గా చెప్తారు..

గత ప్రభుత్వం లో అధికారిక సామాజిక వర్గం వాళ్లే అన్ని పదవులు చేసి ఇవ్వాళ్ళ అందరూ వీఆర్‌లోకి వెళ్లి పోతుంటే వాళ్ళని ఆపి ఎవరినైనా అడిగితే చెప్తారు లోకేష్ అంటే ఏంటో ఏం చేస్తున్నాడో..

రేపటి నుండి ఉదయం 10గంటలకి ఆఫీస్ కి వెళ్లి రిజిస్టర్ లో సంతకం పెట్టి వెయిటింగ్ హాల్లో సాయంత్రం వరకు కూర్చొని, 5 గంటలకి వెళ్లేప్పుడు మరలా సంతకం పెట్టి వెళ్ళాలిసిన పరిస్తితి సీనియర్ ఐపిఎస్ లకి ఎందుకు వచ్చిందో, ఆ ర్యాగింగ్ ఎలా ఉంటుందో వాళ్లలో ఏ ఒక్కరినీ అడిగిన చెప్తారు లోకేష్ కెపాసిటీ ఏంటో..

సమరసింహా రెడ్డిలోలా.. నీ ఇంటికొచ్చా నీ నట్టింటికొచ్చా టైప్ కాదమ్మా లోకేష్.. అతడులో మహేష్ బాబులా.. గోడ కడుతున్నట్లు గులాబీ మొక్కకి అంటు కట్టినట్లు చాలా శ్రద్ధగా పద్దతిగా కొడతాడు..

ఆడు మగాడ్రా బుజ్జా!

- రమాదేవి, విజయవాడ

# జగన్‌కు కడప జడ్పీ కుర్చీ జంజాటం

- కడప జిల్లాలో వైసీపీ అలర్ట్
- జడ్పీటీసీలకు అధిష్టానం నుంచి పిలుపు
- జడ్పీటీసీలు అందరూ ఈ నెల 21వ తేదీన విజయవాడకు రావాలంటూ ఆదేశాలు..
- ప్రత్యేకంగా సమావేశం కానున్న వైఎస్ జగన్
- జిల్లా పరిషత్ చైర్మన్ పదవి చేజారకుండా వైసీపీ కసరత్తు



(రమణ)

కడప: ప్రభుత్వం మారిన తర్వాత.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు ప్రజాప్రతినిధులు, నేతలు.. అధికార టీడీపీ కూటమి వైపు చూస్తున్నారు.. ఇప్పటికే పలు మున్సి పాల్టీలను తమ ఖాతాలో వేసుకుంది తెలుగుదేశం పార్టీ.. అయితే, కడప జిల్లాలో వైసీపీ అలర్ట్ అయ్యింది. ఉమ్మడి కడప జిల్లాలోని జడ్పీటీసీలకు అధిష్టానం నుంచి పిలుపు వెళ్లింది. జిల్లాలోని జడ్పీటీసీలు అందరూ ఈ నెల 21వ తేదీన విజయవాడకు రావాలంటూ ఆదేశాలు వెళ్లాయి. జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజీనామాతో, జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది. దీంతో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి చేజార కుండా వైసీపీ కసరత్తు ప్రారంభించింది.


కాగా, కడప జిల్లాలో మొత్తం 50 జడ్పీటీసీ స్థానాలు ఉండగా వాటిలో రెండు ఖాళీగా ఉన్నాయి. 48 జడ్పీటీసీ సభ్యులలో ఒక గోపవరం మినహా అందరూ వైసీపీ జడ్పీటీసీలే. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు ఐదుగురు జడ్పీటీసీలు, మరో జడ్పీటీసీ బీజేపీ గూటికి చేరారు.

ఈ నేపథ్యంలో.. మరింత మంది జడ్పీటీసీలు చేజారకుండా కడప జెడ్పీ చైర్మన్ పదవి కూడా దూరంగా కాకుండా వైసీపీ అధిష్టానం పావులు కదుపుతోంది. అందులో భాగంగా అంద రినీ విజయవాడకు రమ్మని పిలుపునిచ్చారు. ఇక, విజయ వాడలో జడ్పీటీసీలతో వేర్వేరుగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం అవుతారని తెలుస్తోంది.

# 390 సెల్ ఫోన్ల రికవరీ, అప్పగింత

- ఎస్పీ గంగాధరరావు





విజయవాడ, మహానాడు: కృష్ణా జిల్లా వ్యాప్తంగా చోరీకి గురైన లక్షలాది రూపాయల విలువ చేసే 390 సెల్ ఫోన్లను సీసీఎస్ పోలీసులు రికవరీ చేశారు. సరికొత్త టెక్నాలజీని ఉప యోగించి వాటిని స్వాధీనం చేసు కున్నారు. అంతే కాకుండా సంబంధిత వినియోగదారులకు వాటిని అప్పగించారు.

వీటి విలువ అక్షరాల రూ. 40 లక్షలు. గుడివాడకు చెందిన 202 మంది, మచిలీపట్నానికి చెందిన 96 మంది, పెనమలూరుకు చెందిన 90 మంది ఫిర్యాదుదారులకు ఫోన్లను అప్పగించామని ఎస్పీ గంగాధరరావు తెలిపారు.

# కోల్‌కతా ఘటన తీవ్రంగా కలిచివేసింది..

## ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ, మహానాడు:

కోల్‌కతాలో మెడికోపై జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య.. మానవాళిపై ఒక తీవ్రమైన దాడి! ఒక మాయని మచ్చ. ఇది అత్యంత పాశవిక చర్య. అన్నివిధాలుగా ఖండించ దగినదని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోజులు గడిచిపోతున్నాయి.. కానీ కేసులో పురోగతి కనపడ ట్లేదు. మానవజాతి సిగ్గుపడే ఈ సంఘటనలో పూర్వాపరాలు బయటకు వస్తుంటే వెన్నులో వణుకు పుడుతోంది.. మనుషులుగా మనం ఎంత దిగజారిపోతున్నాం అనేది తలచుకుంటే సిగ్గువేస్తోంది. వైద్య సిబ్బంది అంటే మనకు దేవదూతలతో సమానం. మనల్ని రక్షించే వారినే సమాజంలో భక్షిస్తున్నామంటే, మనల్ని మనం మనుషులని ఎలా అనుకోవాలి? మన మానవత్వం అబద్ధం, మోసం కాదా?

ఒక మహిళగా ఇది నన్ను తీవ్రంగా కలచివేసింది. ఒక ఆడపిల్ల తల్లిగా ఇది నాలో లోతైన భయం నింపింది. గత పదేళ్లుగా మహిళలపై అసంఖ్యాకమైన దారుణమైన దాడులు జరిగాయి.. అత్యాచారాలు, హత్యలు, వారి కుటుంబాలపై కూడా దాడిచేశారు. కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు కూడా.. హత్రాస్‌ను గుర్తుతెచ్చుకోండి, అలాగే కుల్దీప్ సింగ్ సెంగార్, ఆశారాం, డేరా బాబా వంటి దారుణమైన నేరస్తు లను గుర్తుతెచ్చుకోండి.. వీరికి ప్రభుత్వాల రక్షణ కూడా అందింది కదా. ఈ అత్యాచారాలు, హత్యల నుంచి మహి ళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు దోషులకు రక్షణ కవచంగా వ్యవహరిస్తూ, ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరం. రెండేళ్ళ కిందట అత్యాచార దోషులకు గుజరాత్‌లో పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఇంకా ఎంత దిగజారాలి?

నిర్భయ ఉదంతం తర్వాత, అప్పటి యూపీఏ ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టి, మహిళల భద్రతకు తగినన్ని నిధులు కేటాయించింది. అయితే గడిచిన పదేళ్ళను పరిశీలిస్తే, మహిళల భద్రతకు రూ.7214 కోట్లు కేటాయించగా. కేవలం రూ. 5000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఒక మహిళగా, నిబద్ధత నిండిన కాంగ్రెస్ కార్యకర్తగా, ఈ సంఘటనలో బాధితురాలికి, ఆమె కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేయడంలో మా పార్టీ వైఖరిని పునరుద్ఘాటిస్తు న్నాను. అలాగే అసలైన దోషులను తక్షణమే ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో విచారణ జరిపి, అత్యంత కఠినమైన శిక్షలు విధించాలని పట్టుబట్టుతున్నాం.

కేంద్ర ప్రభుత్వం, మమతా సర్కారు, వారి వారి రాజకీయ కుమ్ములాటలు పక్కన పెట్టాలని కాంగ్రెస్ పార్టీ



డిమాండ్ చేస్తోంది. వీటికి ఇది సమయం కాదని కాంగ్రెస్ విజ్ఞప్తి చేస్తోంది. మనం ముందు మనుషులుగా స్పందించి, బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలి.

వైద్యులు, యావత్ మెడికల్ సిబ్బందికి మేం ఎల్లపుడూ అండగా నిలుస్తాము.

ఈ రోజు ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ పిలుపునిచ్చిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున బేషరతుగా మద్దతు ప్రకటిస్తున్నాం. వారి డిమాండ్లు తెలుసుకొని, వారి భయాలు పోగొట్టే దిశగా, మహిళల భద్రతా విషయంలో, దేశంలోని అన్ని ప్రభుత్వాలు కఠినాతి కఠినంగా వ్యవహరిం చాలని గట్టిగా కోరుతున్నాం.

# సింగరేణి సంస్థ విశ్వవ్యాప్తంగా విస్తరించాలి

- మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్ లో అడుగు పెట్టాలి
- లిథియంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి
- సింగరేణిపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,మహానాడు:

సింగరేణి సంస్థ దేశ స్వాతంత్రం కంటే ముందు నుంచీ ఉన్న సంస్థ. ఎంతో నిష్ణాతులైన, సమర్ధులైన సిబ్బంది ఉన్న సంస్థ. బొగ్గు ఉత్పత్తిలో తిరుగులేని నైపుణ్యం ఉన్న సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. శని వారం బాబాసాహెబ్ అంబేద్కర్ సచివా లయంలో సింగరేణి సంస్థ భవిష్యత్ ప్రణాళిలు, అభివృద్ధిపై జరిగిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోంది. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మార బోతున్నాయి. ఈ పరిస్థితుల్లో లిథియం వంటి అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలని చెప్పారు. సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ-ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్‌లో ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఇందుకోసం అవసరమైతే ఒక కన్సల్టెన్సీని నియమించుకోవాలని సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఫ్లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్‌లను ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు



ఉప ముఖ్యమంత్రికి సింగరేణి అధికారులు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తి డీపీఆర్ లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వివరించారు.

ఒరిస్సాలోని నైనీబ్లాక్‌లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి ఆరంభి స్తారని ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ తదితరలు పాల్గొన్నారు.

# భూ కుంభకోణంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

- ముఖ్యమంత్రిని విచారించేందుకు గవర్నర్ అనుమతి

బెంగళూరు,మహానాడు:



కర్ణాటక రాజకీయాల్లో మైసూరు నగరాభివృద్ధి ప్రాదికార భూ కుంభకోణం కలకలం సృష్టిస్తోంది.. దానివల్ల ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవు తున్నాయి. తాజాగా.. కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ముడా స్థలం కేటాయింపు కుంభకోణంలో ముఖ్య మంత్రి సిద్ధరామయ్యను విచారణ చేసేందుకు గవర్నర్ శనివారం ఉదయం ఆమోదం తెలిపారు.

దీంతో, ఈ కేసులో సీఎం సిద్ధరామయ్య విచారణను ఎదుర్కో నున్నారు. దీనికి సంబంధించిన సమాచారం అందినట్లు ముఖ్య మంత్రి కార్యాలయం వెల్లడించింది. సామాజిక కార్యకర్త, న్యాయ వాది టి.జె. అబ్రహం, తన భార్య బీ.ఎం. పార్వతికి కేటాయించిన భూమికి సంబంధించిన కేసులో సీఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతించాలని కోరుతూ కొద్ది వారాల క్రితం గవర్నర్ కు పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటీషన్ పై గవర్నర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సీఎం సిద్ధరామయ్యపై విచారణకు ఆమోదం తెలిపారు. కొద్దిరోజుల ముందు తనపై విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్ ను గవర్నర్ తిరస్కరిస్తారని సీఎం సిద్ధరామయ్య విశ్వాసం వ్యక్తం చేశారు.

# 2 లక్షల లోపు రైతు రుణాలన్నింటిని మాఫీ చేశాం

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలోని 35 బ్యాంకులకు సంబంధించిన 3292 బ్రాంచులు మరియు 909 PACS ల నుండి 12 డిసెంబర్ 2018 నుండి 09 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న పంటరుణాల వివరాలు తెప్పించడం జరిగింది. పాస్ బుక్ కలిగి వుండి రుణాలు పొందని ఖాతాల సంఖ్య 42 లక్షలు (ఆధార కార్డ్ నంబరు తప్పుగా నమోదైన ఖాతాలు, పంట రుణంలో అసలు కన్నా వడ్డీ ఎక్కువ వున్న ఖాతాలు తప్ప అన్నీ వివరాలు సరిగ్గా ఉన్నవి)రుణమాఫీ 2024 పథకం విధివిధానాలు, మార్గదర్శకాలతో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి పంట కాలంలోనే ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt.No.567 విడుదల చేశాం. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన 3 రోజులకే అనగా జులై 18, 2024 నాడు, లక్షలోపు రుణాలున్న ఖాతాదారులు 11,50,193 కు 6098.93 కోట్లు విడుదల చేసి వారి రుణ విముక్తులను చేయడం జరిగింది.

రెండవ విడతలో లక్ష నుండి లక్షయాబై వేల వరకు రుణాలు ఉన్న 6,40,823 ఖాతాదారులకు 6190.01 కోట్లు విడుదల చేసి, వారిని రుణ విముక్తులను చేశాం. మూడవ విడుతలో అనగా ఆగస్టు 15, 2024 నాడు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు 2 లక్షలలోపు రుణాలు 4,46,832 ఖాతాలలో 5644.24 కోట్ల నిధులు విడుదల చేసి వారిని విముక్తులను చేసాం. మూడు విడతలలో మొత్తం 22,37,848 ఖాతాలకు 17933.19 కోట్ల నిధులు విడుదల చేసి ఆగస్టు 15 లోగా 2 లక్షల వరకు రుణం ఉన్న రైతులందరిని రుణ విముక్తులను చేయడం జరిగింది.

రుణమాఫీ 2024 కు సంబంధించి రేషన్ కార్డు ప్రామాణికం కాదు అని పదేపదే చెప్పడం జరిగింది. కేవలం కుటుంబ నిర్ధా రణకు మాత్రమే దానిని పరిగణలోనికి తీసుకున్నాము. 2 లక్షల లోపు రుణాలు ఉండి, రేషన్ కార్డు లేనివారు, ఆధార్ కార్డు వివరాలు తప్పుగా నమోదైనవారు మరే ఇతర కారణముతో రుణమాఫీ వర్తించని వారు వారికి దగ్గరలో ఉండే వ్యవసాయ అధికారిని సంప్రదిస్తే కారణం తెలుస్తుంది. దానిని బట్టి తగిన రికార్డులు సమర్పిస్తే వారికి కూడా త్వరలో రుణమాఫీ వర్తింపచేస్తాం.

ఇప్పటికే వ్యవసాయాధికారులందరికీ ఆదేశాలు జారీ చేశాం. మండల పరిధిలో ఉన్న అన్ని బ్యాంకు బ్రాంచులు /PACS లకు సంబంధించిన అన్ని సమస్యాత్మక ఖాతాలకు పూర్తి బాధ్యత ఆ మండల వ్యవసాయాధికారి తీసుకుంటారు.రైతు కుటుంబ నిర్ధారణ కోసం మండల వ్యవసాయాధికారి స్వయంగా రైతు కుటుంబాల దగ్గరికి వెళ్లి ఖాతాదారులు, వారి కుటుంబ సభ్యుల వివరాలు మరియు ఆధార్ వివరాలు తీసుకుని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు.

ఒకవేళ రుణఖాతాలో నమోదైన పేరు, ఆధార్‌లో నమోదైన పేరుతో సరిపోలకపోతే ఖాతాదారుని దగ్గర సరైన వివరాలు సేక రించి పోర్టల్‌లో అప్ లోడ్ చేస్తారు. ఒకవేళ బ్యాంకు సమర్పించిన అసలు మరియు వడ్డీలలో తేడా ఉన్నట్లయితే ఖాతాదారుడు వ్యవసాయాధికారికి తెలియజేయాలి.



ప్రతి జిల్లా వ్యవసాయాధికారి జిల్లా వ్యాప్తంగా రోజువారి అందిన ఫిర్యాదులను సాయంత్రం 5 గంటలలోపు డైరెక్టర్, వ్యవసాయ శాఖ కార్యాలయానికి పంపిస్తారు. అదేవిధంగా కొన్ని బ్యాంకుల నుండి సాంకేతిక సమస్యల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70,000 నుండి 80,000 లోపు ఖాతాలకు సంబంధించి వివరాలు కూడా తెప్పించుకుంటున్నాము. (ఆధార్ నెంబర్లు సమర్పించకపోవడం, రుణాల మంజూరి తేదీలలో తప్పులు వంటివి) వీటిని పరిష్కరించడానికి రాష్ట్రస్థాయిలో అధికారుల బృందం చర్యలు తీసుకొంటున్నది.

మొదటి, రెండు విడతలలో తప్పులు దొర్లిన 7,925 ఖాతా లను సరిచేసి 44.95 కోట్లు నిధులు ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారు 2 లక్షల కంటే పైన తీసుకొన్న రుణఖాతాలకు సంబధించి అట్టి ఖాతాదారుడు 2 లక్షల పైన ఉన్న మొత్తాన్ని బ్యాంకులలో జమ చేసిన పిమ్మట వారికి కూడా 2 లక్షల వరకు రుణమాఫీ పథకాన్ని వర్తింపచేయుటకు చర్యలు తీసుకొంటాం.

ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల లోపు రుణమాఫీని ఆగస్టు 15 కల్లా పూర్తిచేశాం.

రుణమాఫీ ప్రక్రియ పూర్తికాకముందే కొందరు రాజకీయ నాయకులు తొందరపడుతున్నారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోను ఇంతవరకు అధికారంలోకి వచ్చిన మొదటి పంటకాలంలోనే 31,000 కోట్ల నిధులు కేటాయించుకొని, దానిలో 2 లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15 వరకు పూర్తి చేసుకొని, 2 లక్షలకు పైన ఉన్న రుణాలను కూడా, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2 లక్షల కంటే అధికంగా ఉన్న రుణం మొత్తాన్ని ఖాతాదారుడు జమచేసిన పిదప రైతులకు చెల్లించుటకు ప్రభుత్వం సిద్దపడుతుండగా, రైతులను అయోమయానికి గురిచేసే విధంగా ప్రతిపక్ష నాయకులు ప్రవర్తించడం దురదృష్టకరం. ఒకవేళ నిజంగా రైతుసంక్షేమాన్ని కోరేవారయితే ముందుగా వారు గత పదిసంవత్సరాలలో చెల్లించకుండా, వదిలేసిన రుణాలు వివరాలు తెప్పించుకొని చెల్లించాల్సిందిగా సూచన చేస్తున్నాను.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 18, ఆగస్టు 2024

# ఆడు మగాడ్రా బుజ్జా!

- **ముబారక్ ద్వారకా సాబ్ !**
- **శభాష్ డీజీపీ ద్వారకా తిరుమల రావు సార్**
- **థ్యాంక్యూ వెరీ మచ్ ..సెల్యూట్ సార్**

ఒకప్పుడు చార్మినార్ వద్ద ఒక గూండాను రోడ్డులో కొట్టు కొంటూ తీసుకెళ్తుంటే.. అంకుశం అనే సినిమాకు బ్రహ్మరథం



పట్టారు. కనిపించని నాలుగో సింహమేరా పోలీస్ అంటే.. అనే సాయికుమార్ డైలాగులకు థియేటర్లు కేకలతో దద్దరిల్లిపోయేవి.

అలాంటిది పొలిటికల్ క్రిమినల్స్‌కు కీలుబొమ్మలు అయ్యి, పోలీసింగ్ మరిచి, సింహాలుగా ఉండాల్సిన వారు, పుట్టిన రోజులకు బొకేలతో వెళ్లి, స్టేజీల మీద డ్యాన్సులు కూడా చేస్తుంటే.. అకృత్యాల మీద రోడ్లలోకి రాకుండా ఇంటి గడపలోనే అణిచేస్తుంటే.. ఒక విధమైన అసహ్యం పుట్టింది సమాజంలో.

విశాఖ నడి వీధిలో గంజాయి బ్యాచ్ తన పెళ్లాంను, కుటుంబాన్ని అల్లరి చేస్తుంటే అడిగిన భర్తను అక్కడే కొట్టడం నుండి, మా అక్కను అల్లరి చేస్తారా అని అడిగిన అమర్నాథ్ గౌడ్‌ను సజీవ దహనం చేసిన ఘటనలను సమాజం భరించింది.

పోలీసు వ్యవస్థ ఇలా అయిపోతే.. మన మాన,ధన,ప్రాణ, ఆస్తులకు రక్షణ ఏది అనే ఆవేదన కలిగింది యావత్తు రాష్ట్రానికి. బాధితులు మరింత బాధపడేలా కేసులు పెడుతుంటే.. పోలీస్ స్టేషనుకు వెళితే మరింత నరకం అని కుటుంబాలతో సహా ఆత్మ హత్యలు చేసుకొన్న ఘోర పరిస్థితులు చూసి, భయంతో మూగబోయిన ప్రజాస్వామ్యం, తమదైన రోజు తెలివిగా.. పదకొండు ముక్కలు అయ్యేలా ముక్కలు ముక్కలుగా కొట్టారు అరాచక పాలక వైకాపాను. అలాగే కొనసాగి ఉంటే అరాచకం ప్రబలి సమాజం కూడా ఆటవిక వ్యవస్థగా మారేది.

జనంతో పాటు స్వేచ్ఛ వచ్చిన మీ శాఖలో.. ఆ అరాచక వాదుల అవశేషాలను కనిపెట్టి, ఆ గౌరవ రక్షణ విధుల నుండి దూరం పెడుతూ ప్రధాన కార్యాలయానికి

రిపోర్ట్ చేయమని ఆదేశాలు ఇస్తుంటే.. యావత్తు ఆంధ్రా ఆనందిస్తోంది. ఇప్పుడిప్పుడే పూర్వ గౌరవం, నమ్మకం కలుగుతోంది పోలీసు వ్యవస్థ మీద.

న్యాయం కోసం పోలీసు స్టేషనుకు సామాన్యుడు వచ్చే పరిస్థితుల కోసం జరుగుతున్న ఈ ప్రక్షాళనను చూసి ప్రజలు పట్టరాని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

డీజీపీ ద్వారకా తిరుమలరావు తీసుకున్న ఈ అసాధారణ నిర్ణయం చూసిన తర్వాత.. ఓ సినిమాలో తనికెళ్ల భరణి చెప్పిన, ఆడు మగాడ్రా బుజ్జ ..అన్న డైలాగు గుర్తుకురాక మానదు.

-సత్యం

# ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియెట్‌లో కోవర్ట్ ఆపరేషన్?

- **ఓ కీలక మంత్రి పేషీలో ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డి బంధువు?**
- **లోపల ఏం జరిగినా ప్రభుత్వంలోని చాలా మందికంటే ముందే వైసీపీకి తెలిసిపోతోందా?**
- **టీడీపీ నాయకుల ఆందోళన నిజమేనా?**
- **సచివాలయంలో ఏం జరుగుతోంది?**
- **ఏయే విభాగాల్లో వైసీపీ అనుకూలురు ఉన్నట్టు?**

(రమణ)

ఏపీ సచివాలయంలో ఇప్పుడు కోవర్ట్ ప్రకంపనలు రేగు తున్నాయి. వెయింటింగ్‌లో ఉన్న ఐపీఎస్‌లు విచారణలను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలతో ఇంకా తెర మీదకు రాని అంశాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ మొదలైంది.

ఈ క్రమంలోనే అందరి దృష్టి సెక్రటేరియెట్ వైపునకు మళ్ళుతోందట. సచివాలయంలో తమ భక్తులను వైసీపీ జాగ్రత్తగా ప్లాన్ చేసి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందన్న చర్చ ప్రభుత్వ వర్గాలకు కునుకుపట్టనివ్వడం లేదని అంటున్నారు.

చాలా విభాగాల్లో సెక్షన్ ఆఫీసర్లు మొదలుకుని.. ఆ పైస్థాయి వరకు వివిధ హోదాల్లో పాత ప్రభుత్వంలో పని చేసిన వారు ఇప్పటికీ అలాగే ఉన్నారని, అదే ఫోకల్ పోస్టింగుల్లో కొనసాగుతున్నారనే చర్చ జోరుగా ఉంది సచివాలయ వర్గాల్లో. ఫైనాన్స్, జీఏడీ, మున్సిపల్ అడ్మిన్, విద్యా శాఖ, పంచాయతీ రాజ్, వైద్యారోగ్యం ఇలా వివిధ విభాగాల్లోని కీలక స్థానాల్లో ఇప్పటికీ కొన్ని చోట్ల వైసీపీ అనుకూలురు ఉన్నారని అంటున్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎలాంటి కీలక పరిణామాలు జరిగినా.. వాళ్ళు చిటికెలో వైసీపీకి సమాచారం చేరవేస్తున్నారన్న టాక్ బలంగా నడుస్తోంది.

వీళ్ళద్వారా ప్రభుత్వంలోని చాలా మంది ముఖ్యులకంటే ముందుగా వైసీపీ హెడ్ క్వార్టర్స్‌కే సమాచారం చేరిపోతోం దన్న గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి. దానివల్ల ఏదో అయిపోతుందని కాకున్నా.. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి వాడే ప్రమాదం ఉందన్న భయాలు పెరుగుతున్నట్టు తెలిసింది. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి నాళ్లల్లోనే ఉద్యోగులు వ్యతిరేకించే జీపీఎస్ జీవో.. గెజిట్ అప్లోడ్ వంటివి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చాయి. దాని వెనుకకుట్ర ఉందని తెలిసినా.. ఇప్పటి వరకు చర్యలూ లేవన్న అసహనం టీడీపీ అనుకూల వర్గాల్లో ఉంది.

సాంకేతికంగా సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోక పోవడం కుదరకున్నా.. వారిని అక్కడి నుంచి పక్కకు తప్పించారా.. అంటే అది కూడా లేదనే సమాధానమే వస్తోందట. ఇలాగే ఉంటే భవిష్యత్తులో కష్టాలు తప్పవనే చర్చ జరుగుతోంది. ఇక అక్కడ ఇక్కడ అని కాకుండా.. ఏకంగా సీఎం ఉండే ఫస్ట్ బ్లాక్ నుంచే కొన్ని విషయాలు బయటకు వచ్చేసిన సంఘటనలూ ఉన్నాయనే చర్చ జరుగుతోంది.

కొన్నాళ్ల క్రితం ఓ ప్రముఖ వ్యక్తి సీఎం చంద్రబాబును కలవడానికి వస్తే.. ఆ విషయం ఫస్ట్ బ్లాకులో ఉన్న వారికంటే ముందుగానే సోషల్ మీడియాలో వచ్చేసింది. దీన్ని చూసి ఫస్ట్ బ్లాకులో ఉండేవారే కంగుతిన్నారట. ఇక మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల పేషీల్లోనూ కొందరు గత ప్రభుత్వ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్నవాళ్లు చేరుతున్నట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం వెయిటింగులో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డికి అత్యంత సమీప బంధువు ఓ కీలక




మంత్రి పేషీలో ఉన్నట్టు సమాచారం. టీడీపీని, చంద్రబాబును టార్గెట్ చేశారనే అభియోగాలు ఉన్న కొల్లి రఘురామిరెడ్డి బంధువులు ఏకంగా అత్యంత కీలకమైన శాఖ మంత్రి వద్దకు చేరడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నాయట సచివాలయ వర్గాలు. అయితే.. ఆ ఐపీఎస్‌తో బంధుత్వం ఉన్నంత మాత్రాన అనుమానించాల్సిన అవసరం లేదుగానీ... కానీ సదరు వ్యక్తి కదలికలు.. చేస్తున్న పనులే అనుమానాస్పదంగా ఉన్నాయంటున్నారు కొందరు. స్వయంగా ఆ అధికారి కీలక మంత్రి పేషీలో తిష్టవేయడమే కాకుండా.. తనకు పరిచయం ఉన్న వాళ్లని వివిధ మంత్రులు లేదా.. కీలక అధికారుల పేషీల్లోకి చొప్పించే ప్రయత్నం చేస్తున్నారట. ఇప్పుడిదే సచివాలయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ఇలా వివిధ శాఖల్లో సెక్షన్ ఆఫీసర్లుగానూ.. వివిధ మంత్రులు.. కీలక అధికారుల పేషీల్లోనూ వైసీపీ తమకు అనుకూలమైన వారిని ప్లాంట్ చేస్తోందన్న చర్చ జరుగుతోంది ప్రభుత్వ వర్గాల్లో. దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయట టీడీపీ శ్రేణులు. అలాగే ఇంకొంత మంది కీలక అధికారుల దగ్గర పని చేసే గన్‌మెన్ కూడా గతంలో మంత్రుల వద్ద పని చేసిన వారేనని తెలిసింది. ప్రభుత్వానికి, కీలక విచారణలకు సంబంధించి ఎక్కడైతే యాక్టివిటీ ఎక్కువగా జరుగుతుందో.. అలాంటి అధికారుల దగ్గర తమకు అనుకూలంగా ఉండే గన్‌మెన్‌ను వైసీపీ అనుకూల అధికారులు జొప్పిస్తున్నట్టు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇక కీలక విచారణలు చేపట్టే ఓ ఉన్నతాధికారి చుట్టూ ఉన్న వారంతా%%. గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఉన్న పీఎస్సార్ ఆంజనేయులుకు సన్నిహితంగా ఉన్నవాళ్లేనని.. పీఎస్సార్ మనుషులే తన చుట్టూ ఉన్నారని సదరు అధికారి సైతం వాపోతున్నట్టు తెలిసింది. ఈ గన్‌మెన్ విషయంలో పకడ్బందీగా ప్రణాళిక రచించి.. ఆ ప్లాన్‌ను జాగ్రత్తగా ఎగ్జిక్యూట్ చేసే విషయంలో పీఎస్సార్ సక్సెస్ అయ్యారనే చర్చ జరుగుతోందట అధికార వర్గాల్లో. ఇతర కీలక అధికారుల వద్ద కూడా దాదాపుగా ఇలాంటి పరిస్థితే ఉందట.

# రేవంత్ రెడ్డిది నోరా మోరా..

- **వస్తవా? పోదామా... రేవంత్ రెడ్డి?**
- **ప్లేసు, డేటు, టైము నువ్వే చెప్పు**
- **ఏ జిల్లాకు పోదాం, ఏ నియోజకవర్గానికి పోదాం**
- **పరిపాలనలో ఫ్లాప్... తొండి చేయడంలో తోపు.. బూతులు మాట్లాడంలో టాపు**
- **తప్పు అయ్యింది అని క్షమాపణ అడుగు**
- **దమ్ముంటే రుణమాఫీ మీద శ్వేత పత్రం విడుదల చేయండి.**
- **తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్,మహానాడు: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు దొంగతనం చేసిన దొంగనే దొంగ దొంగ అని బిగ్గరగా అరిచినట్లు ఉంది. రుణమాఫీ ఎగనామం పెట్టి ఫోజులు కొడుతున్నారు. పాక్షికంగా అమలు చేశారు తప్ప పూర్తిగా చేయలేదు. తప్పు అయ్యింది అని క్షమాపణ అడుగు. రాజీనామా చెయ్యి రేవంత్ రెడ్డి. నోరు పెద్దగా చేసుకొని మాట్లాడితే లాభం ఉండదు.

కాంగ్రెస్ రుణమాఫీ కథ ఎట్లుందంటే.. ఎనకటికి ఎవడో పంచపాండవులు అంటే మంచం కోళ్లవలె.. ముచ్చటగా ముగ్గురు అని చెప్పి రెండు వేళ్లు చూయించాడట. అట్లున్నది కాంగ్రెస్ రుణమాఫీ కథ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిసెంబర్ 9 సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా 40వేల కోట్ల రూపాయల రుణ మాఫీ ఏకకాలంలో చేస్తానని ఇదే నోటితో చెప్పిండు. ఏమైంది? డిసెంబర్ 9 మాట తప్పిండు.

ఇగ వట్టిగ డేట్లు చెబితే నమ్మరని పార్లమెంట్ ఎన్నికలు గట్టెక్కించుకోవడానికి, కనిపించిన దేవుడి మీదల్లా ఒట్లు పెట్టి, అదే నోటితో 31వేల కోట్లు ఆగస్టు 15 కల్లా చేస్తానన్నడు. బడ్జెట్ డాక్యుమెంట్ లో 26వేల కోట్లు అని పెట్టిండు. నేను అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రశ్నించిన. మొదట 40వేల కోట్లన్నవు, తర్వాత 31 వేల కోట్లన్నవు, బడ్జెట్ లోనేమో 26 వేల కోట్లు పెట్టినవ్ అని ప్రశ్నించిన. ఏ రైతులను తీసేస్తున్నవ్, ఎందుకు తీసేస్తున్నవ్ అని నిలదీశిన. రైతు రుణమాఫీ, రైతు భరోసా మీద చర్చ పెట్టాలని పట్టుపట్టిన. పెడతా అని చెప్పి ముఖం చాటేసి పారిపోయిండు.

మొన్న ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు రుణమాఫీ అయిపోయిందని ప్రకటించిండు. సరే చేసిండేమో అనుకొని లెక్కలు చూస్తే, కేవలం 17వేల కోట్లతో 22లక్షల మందికి చేసిండని లెక్క తేలింది. అసెంబ్లీ ఎన్నికలప్పుడు 40వేల కోట్లు చెప్పి, తీరా చేసింది ఎంతంటే 17వేల కోట్లు. అంటే 23వేల కోట్లు కోత పెట్టిండు.

క్యాబినెట్ మీటింగ్ నాడు, పార్లమెంట్ ఎన్నికల నాడు చెప్పిన 31వేల కోట్లతో పోలిస్తే 14వేల కోట్లు కోత పెట్టిండు.

బడ్జెట్ కేటాయింపుల్లో చెప్పిన 26 వేల కోట్లతో పోలిస్తే 9 వేల కోట్లు కోత పెట్టిండు.

పార్లమెంట్ ఎన్నికలపుడు రైతుల సంఖ్య 47 లక్షలు అని చెప్పిండు. మొత్తంగా మూడు విడతలకు 22 లక్షల మంది రైతులకు చేసిండు. అంటే చెప్పిన సంఖ్యకు సగం కూడా చేయలేదు. లెక్కచేస్తే 46శాతం మంది రైతులకే చేసినట్లు తేలుతున్నది. సుమారు 25లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టినట్లు తన రికార్డులే చెబుతున్నాయి. ఈ పాటి పోటు పనికి సిగ్గులేకుండా తను తన వందిమాగదులు కలిసి రుణమాఫీ చేసినం అని చెప్పుకుంటూ చంకలు గుద్దుకుంటున్నరు.

రేవంత్ రెడ్డిది నోరా మోరా? చెప్పెటోనికి చెవుడైనా వినేటోనికి వివేకం ఉంటది కదా?

మొదటి దఫా మేము లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తేనే 36లక్షల మంది రైతులకు 17వేల కోట్ల ప్రయోజనం చేకూరింది. మీరు రెండు లక్షల రుణమాఫీ చేస్తే రైతుల సంఖ్య పెరగాలె, డబ్బులు డబుల్ కావాలె. అటువంటిది రైతుల సంఖ్య దాదాపు 14లక్షలు ఎట్ల తగ్గింది? డబ్బు గదే 17 వేల కోట్లకు అటు ఇటుగా ఉన్నది.

ఎవర్ని మభ్యపెడుతున్నరు ఏమనుకుంటున్నరు? ఎవర్ని మోసం చేస్తున్నరు?

పట్టపగలు నట్టనడి బజార్ల నిట్టనిలువున రైతులను ముంచి పారేసినవ్. నువ్వు నిజంగనే రైతు రుణమాఫీ అయ్యిందనుకుంటున్నవా? రేవంత్ రెడ్డి నేను మళ్లీ సవాల్ విసురుతున్నా. రైతులందరికి రుణమాఫీ అయ్యిందని దమ్ముంటే నిరూపించు.

ప్లేసు, డేటు, టైము నువ్వే చెప్పు. ఏ జిల్లాకు పోదాం, ఏ నియోజకవర్గానికి పోదాం, ఏ మండలానికి పోదాం, ఏ గ్రామానికి పోదాం. నీ నియోజకవర్గం లేదా నా నియోజక వర్గం.. ఎక్కడికైనా పోదాం. నేనంటున్నది కరెక్టో, నువ్వంటు న్నది కరెక్టో ఖుల్లం ఖుల్లా తెలుస్తది. నీ ప్రకటనల డొల్లతనం కూడా బయట పడుతది. వస్తవా? పోదామా రేవంత్ రెడ్డి?

నేను నీలాగా మాట తప్పెటోడిని కాదు. కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, పార్టీలు మారి ముఖ్యమంత్రి అయిన చరిత్ర కాదు నాది.

తెలంగాణ ఉద్యమం నుంచి వచ్చినోడిని, ప్రజల కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం పదవులు లెక్కపెట్టకుండా రాజీ నామాలు చేసినోడిని. నువ్వు చంద్రబాబు చంకల జొర్రి రైఫిల్ పట్టుకున్న నాడు నేను ప్రజల కొరకు రాజీనామా చేసినవాడిని.

రుణమాఫీ చేసిన, రాజీనామా అని రంకెలేస్తున్నవ్ రేవంత్ రెడ్డి. నేను చాలా స్పష్టమైన సవాల్ విసిరిన. ఆగస్టు 15 లోపు రైతులందరికి 2లక్షల రుణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీల్లోని 13హామీలను సంపూర్ణంగా నెరవేరిస్తే నేను రాజీనామాకు సిద్ధమని ప్రకటించిన. ప్రజలకు నువ్వు ఇచ్చిన హామీ నెరవేరితే చాలు.. పదవి ఉంటే ఎంత పోతే ఎంత అనుకున్నా.

ఆరు గ్యారెంటీల సంగతి పక్కన పెట్టు. కనీసం రుణమాఫీ మాటను కూడా నెరవేర్చుకోలేకపోయావు. అడ్డంగా దొరికిపోయావు. నేను అనుకున్నట్లుగానే రుణమాఫీ పేరిట రైతుల నెత్తిన కాంగ్రెస్ టోపి పెట్టినవ్. ఇది కవర్ చేసుకోవడానికి ముఖ్యమంత్రి పదవి స్థాయిని దిగజార్చుతూ రోత ప్రచారం మొదలు పెట్టినవ్.

మభ్యపెట్టి మతలబు చేసి ఎక్కువ రోజులు అందరిని నమ్మించలేవు. రైతన్నను దగా చేసిన నీ తీరును యావత్ ప్రజానీకం గమనిస్తున్నది.

అధికారంలోకి వచ్చేది మేమే. 2లక్షల రుణాలు తెచ్చుకొండి అని రెచ్చగొట్టినవ్.

తీరా అధికారంలోకి వచ్చి 8 నెలల గడిచాక రుణమాఫీకి గండి కొట్టినవ్. అధికారం దక్కించుకునేందుకు మోసం. దక్కిన అధికారాన్ని నిలుపుకునేందుకు మరో మోసం. నీ 8




నెలల ప్రయాణమంతా మోసాల చరిత్రనే రేవంత్ రెడ్డి.

బిఆర్ఎస్ పార్టీ తొమ్మిదన్నరేండ్ల కాలంలో 70వేల కోట్లు రైతు బంధు కింద, 30వేల కోట్లు రుణమాఫీ కింద మొత్తం లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది. నువ్వు మాత్రం ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక ఉసూరుమనిపించినవ్. రైతులకు రైతు భరోసా అన్నవ్, రైతు కూలీలకు అన్నవు, కౌలు దారులకు అన్నవ్ అందరికి ఎగనామం పెట్టినవ్.

రైతు బంధు పైసలు ఎగ్గొట్టి, ఆ పైసలు ఇటు డైవర్ట్ చేసి తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి డప్పు కొట్టుకుంటున్నవ్, డబ్బా వాయిస్తున్నవ్. రైతు బంధు డబ్బులు డైవర్ట్ చేసినవ్. ఆగస్టు 6న తెలంగాణ భవన్ లో రుణమాఫీ కాల్ సెంటర్ ఏర్పాటు చేసినం. ఫోన్ కాల్స్, వాట్సప్ ద్వారా గడిచిన 10, 11 రోజుల్లో లక్ష 16 వేల ఫిర్యాదులు వచ్చినయ్. రుణమాఫీ కాలేదు న్యాయం చేయండని రైతులు ఆవేదన చెందుతున్నరు.

ఊళ్లల్లకు పోతే రైతన్నలు కన్నీళ్లు పెట్టుకుంటున్నరు. రుణమాఫీ కోసం అగ్రికల్చర్ ఆఫీస్, బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నరు. అధికారుల కాళ్ల వేళ్ల మీద పడి వేడుకుంటున్నరు. ఓపిక నశించి బ్యాంకుల ముందు నిరసన తెలుపుతున్నరు.

ఇదంతా అబద్దమా రేవంత్ రెడ్డి. రోజూ పత్రికల్లో, టీవీల్లో వస్తున్నవే కదా. రైతుల ఆవేదన ఈ ప్రభుత్వానికి ఎందుకు కనిపించడం లేదు.

ఒకవైపు రైతు బంధు రాక, మరోవైపు మీరు రుణమాఫీ చెయ్యక రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం కళ్లు, చెవులు, నోరు లేనట్లు వ్యవహరిస్తున్నది. దమ్ముంటే రుణమాఫీ మీద శ్వేత పత్రం విడుదల చేయండి. రైతులు ఎందరు? అప్పు ఎవరికి ఉంది. ఎంత డబ్బుఖాతాల్లో జమ అయ్యింది బయట పెట్టండి.

ఒక్క విషయంలో మాత్రం నిన్ను ఒప్పుకోవాలి రేవంత్ రెడ్డి. పరిపాలనలో ఫ్లాప్.

తొండి చేయడంలో తోపు. బూతులు మాట్లాడంలో టాపు. ఇందులో ఎవరికి అనుమానం లేదు.రుణమాఫీ చేయలేక చేతులెత్తేసినందుకు నువ్వు రాజీనామా చేయాల్సింది పోయి, సిగ్గులేక చోర్ ఉల్టా కొత్వాల్ కో డాంట అన్నట్లు నన్ను రాజీ నామా చేయమంటున్నారు. రుణమాఫీలో కోత మాటలేమో రోత. ఇది నీ వైఖరి. బూతులు తిడితే రుణమాఫీ అయి పోతుందా? ఖాతాల్లో డబ్బులు పడతాయా?

తొండి చేసుకుంట మొండిగ మాట్లాడుతున్నవ్.

రంకెలేస్తే అంకెలు మారిపోవు. అబద్దాలు నిజమైపోవు. మమ్మల్ని తిట్లు తిడుతవ్ కావొచ్చు, కానీ దేవుడి మీద పెట్టిన ఒట్లు ఎట్ల మర్చిపోతవు. రేవంత్ రెడ్డి ఏమన్నడు. ఎన్ని దేవా లయాల మీద ఒట్లు వేసిండు? యాదగిరి గుట్ట లక్ష్మినర్సింహా స్వామి సాక్షిగా.. రామప్ప దేవాలయం శివుడి సాక్షిగా, సమ్మక్క సారలమ్మ సాక్షిగా, వెయ్యి స్తంభాల గుడి సాక్షిగా.. జోగులాంబ సాక్షిగా.. బాసర సరస్వతి మందిరం సాక్షిగా..

కొమురవెల్లి మల్లన్న సాక్షిగా.. జూబ్లీహిల్స్ పెద్దమ్మ సాక్షిగా.. కురుమూర్తి సాక్షిగా..సిద్దుల గుట్ట సాక్షిగా.. అనంతగిరి కొండల్లో ఉన్న పద్మనాభుడి సాక్షిగా.. పాలమూరు ప్రజల సాక్షిగా, జహంగీర్ పీర్ దర్గా సాక్షిగా... సేవాలాల్ సాక్షిగా, బావూజీ సాక్షిగా... మెదక్ చర్చ్ సాక్షిగా... ఏడు పాయల దుర్గమ్మ సాక్షిగా.. అంటూ గుడి, చర్చి, మసీద్ సాక్షిగా ఒట్లు వేసి రుణమాఫీ అమలు చేస్తానని మాట తప్పిండు.

హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల నమ్ముకున్న దేవుళ్లను కూడా రేవంత్ మోసం చేసిండు. రైతులనే కాదు, దైవ ద్రోహానికి పాల్పడ్డడు. పాలకుడిగా నువ్వు పాపం మూటగట్టుకున్నవు. రాష్ట్రానికి ఎక్కడ లత్తగొడుతదో అని ప్రజలు భయపడు తున్నరు. రైతులకు తీరని ద్రోహం చేసినవ్, దేవుళ్లకు తీవ్రమైన అపచారం చేసినవ్. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి మాట తప్పిన పాపం ఊరికే పోదు అది రాష్ట్రానికి చుట్టుకుంటుంది. ఊర్లల్ల అదే భయ పడుతున్నారు. దేవుళ్ళ మీద నిజమైన భక్తి ఉన్న ప్రతి వ్యక్తి నువ్వు చేసిన పాపం చూసి భయ పడుతున్నాడు.

నువ్వా ప్రాయశ్చిత్తం చేసుకోవు.

నీ పాపం ప్రజలకు శాపం కావద్దని నేను తీర్థ యాత్రకు బయలుదేరుతా. మా పార్టీ సీనియర్ నాయకులు కూడా వస్తారు. ముక్కోటి దేవతల్ని, అల్లా, జీసస్ లను వేడుకుంటా. ఈ పాపాత్ముడు చేసిన తప్పుకు ప్రజలకు కీడు చేయొద్దని వే డుకుంటా. ప్రైమరీ స్కూల్ పిల్లలు కూడా రుణమాఫీ అయ్యిందా లేదా చెబుతరు.

ఎంత మంది ఉండే, ఎంత మందికి వచ్చింది సింపుల్. అది చెప్పలేక, సిగ్గులేదని, జాతి అని మాట్లాడుతారు.

సీఎం ఇలా మాట్లడచ్చునా? మేము ఇంతకంటే ఎక్కువ మాట్లాడతాం. ప్రశ్నిస్తే చావాలని మాట్లాడుతున్నారు. నీ గాడ్ ఫాదర్స్ కి భయపడలేదు. నీ తాటాకు చప్పుళ్లకు బయపడం మిస్టర్ రేవంత్ రెడ్డి. రుణమాఫీ విషయంలో మాట తప్పావ్ ఫెయిల్ అయ్యావు. రుణమాఫీ రైతులందరికి చేసే దాకా, రైతు భరోసా ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డిని వదిలిపెట్టేది లేదు. బీఆర్ఎస్ పక్షాన పోరాటం చేస్తాం. మరో రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుడతాం. పార్టీ తరుపున త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం. రైతుల తరుపున పోరాటం చేస్తం.

### ఇలా దాడులు చేస్తే పెట్టుబడులు వస్తాయా?

పాక్షికంగా జరిగిన రుణమాఫీ మా పోరాటం వల్లే. మేము చేసిన సవాల్ వల్లే. రైతుల తరుపున రుణమాఫీ చెయ్యాలని ప్రశ్నిస్తే గుండాలతో దాడులకు పురమాయించారు.

ఇలా దాడులు చేస్తే పెట్టుబడులు వస్తాయా? అమెరికా పోయింది పెట్టుబడులకా లేక, దాడుల గురించి నేర్చుకోడానికా? ప్రజలు గమనిస్తున్నారు. దాడులు కొత్తకాదు.

దాడులకు భయపడం రైతుల తరుపున పోరాటం చేస్తం. పదేళ్లు అధికారంలో ఉన్నాము. ఇలా ఎప్పుడూ దాడులకు పాల్పడలేదు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటివి జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయి.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 18, ఆగస్టు 2024

## ప్రాజెక్టును గోదావరిలో ముంచేసినోళ్లు సిగ్గు లేకుండా పోలవరం గురించి మాట్లాడుతున్నారు

- నిధులను దారి మళ్లించిన మీకు పోలవరం గురించి మాట్లాడడానికి అర్హత లేదు
- ఏజెన్సీలను మార్చవద్దని పి పి ఏ హెచ్చరిస్తూ లేఖ రాయలేదా?
- ఢిల్లీ ఆంధ్ర భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ఢిల్లీ,మహానాడు:

ఐదేళ్లు అధికారంలో ఉండి పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేసినోళ్లు సిగ్గు లేకుండా పోలవరం గురించి మాట్లాడుతున్నారు. తమ అసమర్ధత పాలనను కప్పిపుచ్చుకోవడానికే సమర్ధవంతమైన నేటి పాలనపై జగన్ అసత్యాలు మాట్లాడుతున్నారు. పోలవరం గురించి వైసిపి మాట్లాడుతుంటే దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు ఉంది.

2020 ఆగస్టులో వచ్చిన వరదల సమయానికి ఎగువ కాపర్ డ్యాం దెబ్బతిన్నదని హైదరాబాద్ ఐఐటీ నిపుణులు చెప్పిన మాట వాస్తవం కాదా? 2019 మే నెల నుంచి 2020 ఆగస్టు వరకు పనిచేసే ఏజెన్సీ లేకపోవడమే డయాఫ్రమ్ వాల్ దెబ్బ తినడానికి కారణమని ఐఐటి నిపుణులు చెప్పలేదా?

2019 మే నెల నుండి రెండు నెలల్లో పూర్తి కావాల్సిన కాపర్ డ్యాం ను 13 నెలలు పూర్తి చేయకపోవడమే డయాఫ్రమ్ వాల్ విధ్వంసానికిగురైందని ఐఐటీ నిపుణులు చెప్పలేదా? క్లిష్టతరమైన ప్రాజెక్టులలో ఏజెన్సీలను మార్చవద్దని పి పి ఏ హెచ్చరిస్తూ లేఖ రాయలేదా?

ఒకే పనిని రెండు ఏజెన్సీలు చేస్తే పోలవరం డ్యాంకు ప్రమాదం వస్తే ఎవరు బాధ్యత వహిస్తారని పిపిఏ మినిట్స్‌లో మిమ్మల్ని హెచ్చరించలేదా? తెలుగుదేశం ప్రభుత్వంలో పోలవరం



ప్రాజెక్టుకు 11,762 కోట్లు ఖర్చు పెడితే కేంద్రం నుంచి వచ్చిన నిధులు 6,764 కోట్లు మాత్రమే.

జగన్ ప్రభుత్వంలో పోలవరంకు 4,167 కోట్లు ఖర్చు పెడితే కేంద్రం నుంచి వచ్చిన నిధులు 8,382 కోట్లు. ఖర్చు పెట్టిన దానికంటే కేంద్రం నుంచి అధికంగా వచ్చిన 3,385 కోట్లు పోలవరం నిధులను దారి మళ్లించిన మీకు పోలవరం గురించి మాట్లాడడానికి అర్హత లేదు.

కేంద్రం నుంచి వచ్చే నిధులు కోసం చూడకుండా ఎదురు ఖర్చు పెట్టింది టిడిపి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం దారి మళ్లించిన జగన్‌కు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంపై చిత్తశుద్ధి ఎక్కడ ఉంది? ఎక్స్‌ఫర్ట్ కమిటీ ఫైనల్ రిపోర్ట్ ఇవ్వకుండానే డ్రాఫ్ట్‌ను ఎడిట్ చేసి తన ఫేక్ స్వభావాన్ని జగన్ మరోసారి బయట పెట్టాడు.

## ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం రిమోట్ రెఫరెన్సింగ్ విధానం అమలు

- పైలట్ ప్రాజెక్టుగా పోలీసు శాఖ, ఆర్టీసీ భూముల సంరక్షణకు చర్యలు
- దశల వారీగా ఎండోమెంట్స్, వక్ఫ్ భూములు సహా ఇతర శాఖల భూముల సంరక్షణ కోసం చర్యలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి వెల్లడి



హైదరాబాద్,మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల భూములు ఇతర స్థిరాస్తులను జియో రెఫరెన్సింగ్ మ్యాపింగ్ ద్వారా సంరక్షించనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి వెల్లడించారు. శనివారం ఖైరతాబాద్ లోని తెలంగాణ రిమోట్ ఏజెన్సీ సెంటర్ (టీజీ రాక్) సంస్థ కార్యక్రమాలను చిన్నారెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల భూములు ఇతర స్థిరాస్తులు నిరంతరంగా దురాక్రమనకు గురవుతున్నాయని, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూముల సంరక్షణ ఏకైక లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా పోలీసు శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) భూములు, ఇతర స్థిరాస్తుల సంరక్షణ కోసం జియో రిఫరెన్సింగ్ మ్యాపింగ్ పద్ధతిని అమలు చేస్తున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.

రానున్న రోజుల్లో ఎండోమెంట్స్, వక్ఫ్ భూములు, ఇతర శాఖల భూముల సంరక్షణ కోసం ఇదే విధానాన్ని కొనసాగిస్తామని చిన్నారెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూముల జోలికి ఎవరూ రాలేని పరిస్థితిని తీసుకుని వచ్చేందుకే జియో రిఫరెన్సింగ్ పద్ధతిని అనుసరిస్తున్నట్లు చిన్నారెడ్డి వివరించారు. ప్రభుత్వ భూముల జోలికి ఎవరైనా వస్తే కఠిన చర్యలు తప్పవు అని చిన్నారెడ్డి హెచ్చరించారు.

జిహెచ్ఎంసి పరిధిలో స్థిరాస్తుల వివరాల సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేట్ సంస్థలకు ఈ బాధ్యత అప్పగించ వద్దన్న విషయాన్ని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. అటవీ శాఖలో మొక్కల సంరక్షణ కోసం వినియోగించే జియో టాకింగ్ బాధ్యతలను ప్రభుత్వ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు అప్పగించాలని, ఈ విషయాన్ని పిసిసిఎఫ్ డోబ్రియాల్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.

హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న 920 చెరువులలో దాదాపు 240 చెరువులు ఆక్రమణకు గురై కబ్జా దారుల చేతుల్లో మాయం అయ్యాయని, ఇలాంటి పరిస్థితులు రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా ను నెలకొల్పిన విషయాన్ని చిన్నారెడ్డి గుర్తు చేశారు.

రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం ప్రతి ఏటా పెరుగుతోందని, దీనిపై పలు అనుమానాలు ఉన్నాయని చిన్నారెడ్డి అన్నారు. ఈ అనుమానాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో జియో రెఫరెన్సింగ్ విధానాన్ని ఉపయోగించి పక్కా సాగు లెక్కలు సేకరించాలని చిన్నారెడ్డి అధికారులకు సూచించారు.

ఒక సంవత్సరంలో కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పడం, మరుసటి సంవత్సరం కోటి యాభై లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పడం వంటి విషయాలను గమనిస్తే ఈ అనుమానాలు కలుగుతున్నాయని చిన్నారెడ్డి అన్నారు.

ఇలాంటి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో రైతుల నుంచే తనకున్న భూమిలో ఏయే పంటలు యంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు అని స్వీయ నివేదికను తీసుకోవాలన్న ఆలోచనను అమలు చేయనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. నిజాయితీకి మారు పేరు రైతులు అని, రైతులు చెప్పే పంట సాగు వివరాలు పక్కాగా ఉంటాయని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు.తెలంగాణ రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులు, ఉద్యోగుల పని తీరును చిన్నారెడ్డి అభినందించారు.

ఈ సమీక్షా సమావేశంలో రిమోట్ సెన్సింగ్ అదనపు డైరెక్టర్ జనరల్ మనోహర్, అర్థగణాంక శాఖ డైరెక్టర్ రుఫస్ దత్తం, పరిపాలన అధికారి రాజోజు నరసింహాచారీ,జేడిశివప్రసాద్, సైంటిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచార పునాదులపై కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కింది

- బీఆర్ఎస్ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

హైదరాబాద్, మహానాడు:

గండిమైసమ్మ చౌరస్తాలోని "దీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్" బ్యాంక్ ముందు రైతు రుణమాఫీ పై ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భౌరంపేట్, దుండిగల్ కి చెందిన రైతులు తమ నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం డిసెంబర్ 9 లోపు అందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షలరుణమాఫి చేశామని చెబుతూ రైతాంగాన్ని నట్టేటా ముంచిందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎద్దేవా చేశారు. బౌరంపేట్, దుండిగల్ ఈ బ్యాంక్ లో 632మంది రైతులు రుణం పొందితే కేవలం 14మంది రైతులకు 4.30లక్షలు మాత్రమే ఋణమాఫీ అయ్యిందని మిగతా 618మంది రైతులకు 2.95కోట్ల రుణాలను మాఫీచేయాలని లేని యెడల మోసపూరిత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పి గద్దె దిగాలని ఎమ్మెల్యే అన్నారు.

రైతుభరోసా రాష్ట్ర వ్యాప్తంగా పత్తాకులేదన్నారు. రుణమాపి డిసెంబర్ 9 నుండి ఆగస్ట్ 15లోగా తెలంగాణ రైతులందరికి రెండు లక్షల రుణమాపి చేస్తానని మాయమాటలు చెప్పిన రేవంత్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబందించి నియోజకవర్గ



వ్యాప్తంగా కేవలం ఐదు శాతం మంది రైతులకు మాత్రమే రుణమాపి చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్, డైరెక్టర్లు భీమ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, జీతయ్య, కృష్ణ, సత్తిరెడ్డి, ఈ. శ్రీనివాస్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, రైతులు పీసరి నర్సిరెడ్డి, భరత్ రెడ్డి, బద్ధం శంకరయ్య, పీసరి కరుణాకర్ రెడ్డి, ఆకుల ఈశ్వరయ్య, నాచారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో రైతులకు నష్టం

- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆత్మ డిపార్టెమెంట్ ఉద్యోగుల ఫిర్యాదు



విజయవాడ, మహానాడు:

అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్ మెంట్ అధారిటీ (ఆత్మ) విభాగాన్ని వ్యవసాయశాఖకు అనుసంధానం చేయకుండా గత వైసీపి పాలన అరాచకంగా సాగిందని ఆత్మ డిపార్టెమెంట్ ఉద్యోగులు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

2014 ఎన్ డి ఎ ప్రభుత్వంలో ఆత్మ డిపార్ట్ ఉద్యోగులు పనిచేశారని అయితే వైసీపి ప్రభుత్వంలో మాత్రం ఆ విధంగా



వ్యవసాయ శాఖకు అనుసంధానం చేయక పోవడంతో కేంద్రం విడుదల చేసిన నిధులుతో పని చేసే వీలు లేకుండా ఉధ్యోగుల పట్ల అరాచకంగా వ్యవహరించిన వైసీపీ వల్ల ప్రస్తుతం 550 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా 100 మంది మాత్రమే ఉన్నారని కర్నూలు జిల్లాకు చెందిన ఆర్ మారుతీ ఎస్వంత్ ఫిర్యాదు చేశారు. కావున ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. చర్యలు తీసుకోక పోతే రైతాంగానికి నష్టం చేకూరుతుందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కృష్ణా జిల్లా పెనుమలూరు మండలం గంగూరు గ్రామానికి చెందిన యనమదల రాజకుమారిని ఫేక్ డాక్యుమెంట్ల తో లక్షల రూపాయాలు దండుకున్న దుర్గాదేవిని అరెస్టు చేయాలని ఫిర్యాదులో పేర్కొంది. కానూరు పోలీస్ స్టేషన్ లో కేసు ఉన్నా దుర్గాదేవిపై కేసు ఉన్నా పోలీసులు ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించింది. వైసీపి నేత ప్రోద్భలంతోనే దుర్గాదేవితో పాటు కాకినాడకు చెందిన గోవిందు, అప్పిరెడ్డి సోమిరెడ్డి తదితరులు ఇబ్రహీంపట్నంలో 1000 గజాలు స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని లక్షల రూపాయలు దండుకుని రిజిస్ట్రేషన్ చేయలేదు. ఇదే విషయం ఆరాతీస్తే అక్కడ ఎటువంటి భూములు లేవని తెలిసి మోస పోయానని భావించాను అని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ విధంగా పలు ఫిర్యాదులు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధిలో ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేషనాయుడు, అధికార ప్రతినిధులు పూడి తిరుపతిరావు, పెద్దిరెడ్డి రవికిరణ్, వారధి కో ఆర్డినేటర్ కిలారు దిలీప్ పాల్గొన్నారు.

## వంద రూపాయల నోటు.. ఎవరికీ తెలియని ఈ అద్భుత నిర్మాణం

కొత్త వంద రూపాయల నోటుకు వెనుక వైపు ఉన్న ఈ చిత్రం పేరు "రాణీ కా వావ్". ఇది ఒక నీటి బావి. ఇది గుజరాత్ లోని పఠాన్ జిల్లాలో ఉంది. వంద రూపాయల నోటు మీదకు వచ్చే వరకు ఎవరికీ తెలియని ఈ అద్భుత నిర్మాణం విశేషాలు.

మామూలుగా దేశంలో ఉన్న చాలా నిర్మాణాలు రాజులు దేవుళ్ల కోసమో తమ రాణుల కోసమో కట్టించారు. కానీ దీన్ని మాత్రం సోలంకి వంశానికి చెందిన రాణి ఉదయమతి తన భర్త భీమ - 1 గుర్తుగా 1050-1100 మధ్య సరస్వతి నది ఒడ్డున నిర్మించింది.

మొత్తం 7 అంతస్థుల్లో నిర్మించిన ఈ బావి పొడవు దాదాపు 213 అడుగులు. వెడల్పు 66 అడుగులు, లోతు 92 అడుగులు. భారతదేశంలో మిగిలిన నిర్మాణాలన్ని నేల మీద నుండి పైకి అంతస్థులుగా నిర్మిస్తే దీన్ని మాత్రం భూమి లోపలికి 7 అంతస్థులుగా నిర్మించడం విశేషం. భూమి లోపలికి తవ్వుతూ నిర్మాణాలు చేయడం ఎంతో కష్టమైనప్పటికి ఈ నిర్మాణం భారతీయుల ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఓ అద్భుత ఉదాహరణ.

ఈ నిర్మాణంలో అద్భుత కథలు చెక్కిన 215 స్థంభాలు, దాదాపు 800 శిల్పాలు ఉన్నాయి. గోడల మీద దశావతారం కథలు, ఇతర పురాణాలు, స్త్రీల గురించి ఎన్నో బొమ్మలు చెక్కబడ్డాయి.

ఈ బావి మరో అద్భుతం లోపలికి దిగిన కొద్ది ఉష్ణోగ్రత తగ్గి చల్లగా ఉంటుంది. 7 అంతస్తులు దిగిన తరువాత బావి ఉంటుంది. అప్పట్లో బావి చుట్టూ ఔషధ మొక్కలు కూడా పెంచారు అందుకే ఈ బావిలో స్నానం చేస్తే రోగాలు తగ్గేవి.

బావి దగ్గరే ఓ తలుపు మూయబడి ఉంటుంది. అప్పట్లో శత్రువులు దాడి చేసినపుడు ఆ తలుపు తెరిచి లోపల 30




కిలోమీటర్ల పొడవు ఉన్న సొరంగ మార్గంలో సిద్దాపూర్ అనే పట్టణానికి చేరే ఏర్పాటు చేశారు.

కానీ ఒకసారి సరస్వతి నదికి వచ్చిన వరదల్లో ఈ బావి పూర్తిగా ఇసుకలో కూరుకుపోయింది. 1980లో ASI {Archeological survey of india) ఆర్కీలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జరిపిన తవ్వకాల్లో ఇది బయటపడింది.

2014లో UNESCO దీన్ని ప్రపంచ వారసత్వ సంపద జాబితాలోకి చేర్చి దీని కీర్తి విశ్వవ్యాప్తం చేసింది. కానీ 2018 జులైలో రిజర్వ్ బ్యాంకు 100 రూపాయల నోటు మీద ముద్రించే వరకు చాలా మంది భారతీయులకు ఈ అద్భుత నిర్మాణం గురించి తెలియక పోవడం బాధాకరం.

- తిలక్

(సేకరణ)

## జిల్లాలో డీసిల్టేషన్ పాయింట్ల ఏర్పాటుకు చర్యలు

- ఇరిగేషన్, మైన్స్ అధికారులకి సూచించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం



నెల్లూరు,మహానాడు:

జిల్లాలో ప్రజలకు ఇసుక ఇబ్బందులు లేకుండా త్వరగా డీసిల్టేషన్ పాయింట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రిపొంగూరు నారాయణ ఇరిగేషన్, మైన్స్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాల్లో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...జిల్లాలో ఉన్న మూడు ఇసుక డిపోలలో నిల్వలు తగ్గిపోతున్న దృష్ట్యా ప్రజలకు ఇసుక ఇబ్బందులు లేకుండా డీసిల్టేషన్ పాయింట్లను గుర్తించి అనుమతులు పొంది ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. డీసిల్టేషన్ పాయింట్లు ప్రారంభమైతే ఇసుక పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తుందని అన్నారు.

వీలైనంత తక్కువ ధరకు ప్రజలకు ఇసుక అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇసుక విషయంలో గట్టిగా వ్యవహరించాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలిస్తున్నారని, కనుక జిల్లాలో ఎక్కడ ఇసుక అక్రమాలు జరగకుండా పటిష్టంగా వ్యవహరించాలని అధికారులకు మంత్రి సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.... ఇసుక డిపోలలో నిల్వలు తగ్గిపోతున్నందున డీసిల్టేషన్ పాయింట్లు అనుమతులు పొంది టెండర్లు పిలవడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువ పాయింట్లు ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు దగ్గరగా వుండి రవాణా ఖర్చులు తగ్గుతాయని అన్నారు.

ఇసుకకు సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే 0861-2943569 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు.

ఇసుక అక్రమాలను అరికట్టడానికి టీములను ఏర్పాటు చేశామని, అలాగే ఇసుక అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని మైన్స్ డిడి సమావేశంలో వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరిండెంట్ కృష్ణ కాంత్. జాయింట్ కలెక్టర్ కార్తీక్, మైన్స్ డి డి శ్రీనివాసరావు ,ఇరిగేషన్ ఎస్.ఇ, కృష్ణ మోహన్, సబ్ కలెక్టర్ విద్యాధరి , ఆర్డీవోలు మలోల, మధులత ఏఎస్పీ సౌజన్య పలువురు అధికారులు పాల్గొన్నారు.

6
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 18, ఆగస్టు 2024

# కూలీలను బందీ చేసి, వెట్టి చాకిరీ!

- మానవత్వాన్ని మంటకలిపిన కలప వ్యాపారి మస్తాన్ వలీ



**నూజండ్ల, మహానాడు:** తన వద్ద ఎప్పటికీ పని ఉంటుందని నమ్మించిన ఓ కలప వ్యాపారి వారిని అతని జిల్లాకు తీసుకువెళ్ళాడు. అక్కడికి వెళ్ళాక తన మనుషులతో కూలీలను బందీలుగా చేశాడు. గొడ్డుచాకిరీ చేయించుకొని.. నెలకు రూ.3 వేలే ఇచ్చేవాడు. రోజంతా పని చేయించుకున్నా.. నిత్యావసర సరకులు సరిగా అందించేవాడు కాదు. దీంతో వారు గంజినీళ్లతోనే కడుపు నింపుకొనేవారు. అనారోగ్యానికి గురైనా ఆసుపత్రికి తీసుకెళ్లేవాడు కాదు. చివరికి వ్యాపారి నిర్వాకంతో నాలుగేళ్ళ పాప మృతిచెందింది. ఇలా మూడేళ్లు వ్యాపారి చెరలో నరకయాతన అనుభవించిన కూలీలకు పోలీసుల సాయంతో విముక్తి లభించింది.

పల్నాడు జిల్లా నూజండ్ల మండలం ఐనవోలుకు చెందిన కలప వ్యాపారి మస్తాన్ వలీ మూడేళ్ళ కిందట తన పొలంలో పనుల కోసం ప్రకాశం జిల్లా త్రిపురాంతకానికి చెందిన ఆరు కుటుంబాలను పనిలో పెట్టుకున్నాడు. వారందరూ యానాది సామాజిక వర్గానికి చెందినవారు. దాదాపు 25 మంది వరకు ఇతని వద్ద పనిచేస్తున్నారు. కలప నరికి.. ట్రాక్టర్లు, లారీల్లో లోడ్లు ఎక్కిస్తుంటారు. ఎండ, వాన అని తేడా లేకుండా పని చేయించుకొని.. ఒక్కొక్క కుటుంబానికి నెలకు రూ.3 వేలే చెల్లించేవాడు.

'మా తమ్ముడి కుమార్తెకు నాలుగేళ్ళు ఉంటాయి. వారం పాటు జ్వరంతో బాధపడుతుంటే.. ఆసుపత్రికి తీసుకెళ్లాలని మస్తాన్ వలీని వేడుకున్నాం. చూపిస్తాలే అంటూ రోజులు దాట వేశాడు. ఓ రోజు మేమంతా పనికి వెళ్ళి వచ్చేసరికి చీమలు పట్టి చనిపోయింది. అయినా పూడ్చి పెట్టి వెంటనే పనికి రమ్మన్నాడు' అని నాగలక్ష్మి అనే మహిళ విలపించింది. బాధితుల్లో 13 మంది చిన్నారులు ఉన్నారు. వీరంతా తిండి లేక, విద్యకు దూరమై దుర్భర జీవితం గడుపుతున్నారు. బాధితుల అవస్థలను గుర్తించిన యానాది సంఘ నాయకులు ఈ విషయాన్ని పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్ళారు.

ఎస్పీ ఆదేశాల మేరకు మస్తాన్ వలీని వినుకొండ గ్రామీణ పోలీసులు విచారించగా.. తన వద్ద వీరందరూ రూ.8 లక్షల అప్పు తీసుకున్నారని చెప్పాడు. కానీ, అందుకు తగ్గ ఆధారాలు చూపించలేదు. పోలీసులు అతణ్ని మందలించి వదిలేశారు. బాధితులు స్వస్థలాలకు వెళ్ళేలా ఏర్పాట్లు చేశారు.

# 'గుంటూరు గబ్బు'పై గళమెత్తిన ఎమ్మెల్యే మాధవి

- కౌన్సిల్ సమావేశంలో అధికారుల తీరుపై గళ్ళా మండిపాటు



**గుంటూరు, మహానాడు:** గుంటూరు కార్పొరేషన్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజా సమస్యలపై గళమెత్తి అధికారుల తీరును నిరసించారు. ప్రధానంగా నియోజకవర్గంలో పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ....

రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా సమ స్యలపై, అభివృద్ధిపై చర్చలు జరుగుతుంటే గుంటూరు కార్పొ రేషన్‌లో మాత్రం పారిశుద్ధ్యంపై ప్రస్తావన చేయటం బాధా కరం. అధికారుల తీరు ఆక్షేపణీయం. ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని అయిన అమరావతిలో భాగమైన గుంటూరు నగరంలో చెత్త, పారిశుద్ధ్య నిర్వహణ మాత్రం దారుణం. కనీసం ఇంటి వద్ద చెత్త కూడా ఎత్తలేని పరిస్థితిలో ఉన్నారు మున్సిపల్ అధి కారులు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నియోజకవర్గ పరిధిలో పర్య టిస్తున్నా.. ప్రధానంగా నాకు చెత్త సమస్య అధికంగా కనబడింది. ఈ విషయమై అధికారులను వద్ద ప్రస్తావిస్తే సరిపడా సిబ్బంది, యంత్రాలు లేవని సాకుగా చెప్పారు తప్ప దానికి సరైన పరిష్కార దిశగా అడుగులు ముందుకు వేయలేదు.

నియోజకవర్గంలో మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు.. సమస్యలను అధికారులను పరిష్కరించమని కోరితే 'చేస్తాం...చూస్తాం' అని సమాధానం ఇస్తున్నారు తప్ప ఎప్పటి లోగా చేస్తామని చెప్పటం లేదు. చిన్న సమస్యల పరిష్కారం కోసం ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా కూడా ప్రయోజనం లేదు. అనేక డివిజన్లో చెత్త వేయడానికి కూడా డబ్బాలు లేవు. అలాగే కాలువలో పేరుకుపోయిన మురికి తొలగించడానికి అనేక కారణాలు చెబుతున్నారు. ఇలా ప్రతి సమస్యకు కారణాలు చెబితే పరిష్కారం దొరకదు కాబట్టి ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించుకొని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి.

స్ట్రీట్ లైట్‌ల విషయంలో కూడా నిర్లక్ష్యం. పాడైపోయిన వాటిలో కొత్తవి పెట్టమని కోరినా ఫలితం లేదు. ఇళ్ళ మధ్య మున్సిపల్, ప్రైవేట్ స్థలాల్లో విపరీతంగా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. ప్రైవేట్ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి, కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఇవి డంపింగ్ యార్డ్ మాదిరిగా తయారవుతాయని మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకు వస్తున్నానన్నారు.

# ప్రభుత్వ చట్టాల పటిష్ఠంతోనే వైద్యులకు రక్షణ

- సీఐటీయూ డిమాండ్



**మచిలీపట్నం, మహానాడు:** ప్రభుత్వ చట్టాలు పటిష్ఠంగా అమలు చేస్తేనే వైద్యులకు రక్షణగా ఉంటుందని సీఐటీయూ కృష్ణా జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు వైద్య ఉద్యోగులు స్థానిక సర్వజన ఆస్పత్రి వద్ద చేస్తున్న ఆందోళనకు సీఐటీయూ కృష్ణా జిల్లా కమిటీ తరఫున ఆయన పాల్గొని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వైద్యులపై దాడి చేసిన వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.పోలినాయుడు మాట్లాడుతూ ఇటువంటి దాడుల నివారణకు కేంద్ర స్థాయిలో చట్టం వస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు బెల్లంకొండ కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకుడు ఓవల్ రావు, సీఐటీయూ నేత సిహెచ్ జై రావు, తదితరులు పాల్గొన్నారు. వైద్య విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రి నుండి రామానాయుడు పేట కూడలి వరకు ర్యాలీగా వెళ్ళి మానవహారంగా ఏర్పడ్డారు.

# దేశవ్యాప్తంగా వైద్యులకు భద్రత కల్పించాలి

- కలకత్తాలో వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా
- వైద్యులపై ఇలాంటి ఘటనలు జరగడం అత్యంత బాధాకరం, విచారకరం
- నిందితులు ఎంతటి వారైనా అత్యంత కఠినంగా శిక్షించాలి
- ఈ పాశవిక ఘటనకు బాధ్యులైన దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సందేశం ఇవ్వాలి
- ఐఎంఏ ప్రకటించిన వైద్య సేవల బంద్‌కు ఎంపీ సంఘీభావం
- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య




**హైదరాబాద్,మహానాడు:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కలకత్తా లోని ఆర్ జీకర్ మెడికల్ కాలేజీలో డ్యూటీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ కఠినంగా వ్యవహరించి నిందితులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

యువ మహిళా డాక్టర్ హత్యాచార ఘటనపై దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా తెలంగాణ ఐఎంఏ పిలుపు మేరకు హైదరాబాద్ ధర్నాచౌక్‌లో జరిగిన నిరసనలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు. విధినిర్వహణలో ఉన్న మహిళా డాక్టర్‌ల రక్షణకు చట్టాలు తీసుకురావలసిన ఆవశ్యకతను ఎంపీ నొక్కి చెప్పారు. ఆగస్టు 9న కలకత్తాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీ లో డ్యూటీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన తీవ్రంగా కలిచి వేసిందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. వైద్యుల పై ఇలాంటి ఘటనలు జరగడం అత్యంత అమానుషం అన్నారు. యావత్ దేశాన్ని కదిలించిన ఈ సంఘటనపై సిబిఐ నిష్పక్ష పాతంగా పూర్తి స్థాయి విచారణ జరిపి నిందితులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అత్యంత దారుణంగా పాశవికంగా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా వైద్యులపై జరిగే దాడుల పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలనీ, దాడులకు పాల్పడే నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్నీ ప్రభుత్వ, ప్రయివేట్ మెడికల్ కళాశాలలు, అస్పత్రులలో భద్రతను పెంచి, వైద్యులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎంత భూమి అమ్మారు? ఎవరు కొన్నారు?

- ఎసైన్డ్ భూముల లావాదేవీలపై సిసోదియా ఆరా

**భోగాపురం, మహానాడు:** విజయనగరం జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో తేడాలను గుర్తించామని, వాటిపై చర్యలకు దిగాలనే ఆదేశాలు జారీ చేశామని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా చెప్పారు. భోగాపురం సమీపంలో ఉన్న 22ఏ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను సిసోదియా పరిశీలించారు.

విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం కొత్త మరడపాలెం సమీపంలో ఉన్న 22ఏ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులను ఆర్పీ సిసోదియా పరిశీలించారు. ఎఫ్సీఓ అడంగల్ తదితర భూముల రికార్డుల వివరాలను ఆర్డీవో సూర్యకళను అడిగి తెలుసుకున్నారు.

రైతులతో మాట్లాడి ఎవరు కొనుగోలు చేశారు? ఎంత భూమి కొనుగోలు చేశారు? అన్న అంశాలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భోగాపురం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి పలు దస్త్రాల వివరాలను అడిగి వాటిని పరిశీలించారు.

క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో తేడాలను గుర్తించామని, వాటిని సరిచేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. భూముల రికార్డులను పరిశీలించడానికి, రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రోజుకో జిల్లా చొప్పున పర్యటిస్తున్నట్లు ఆర్పీ సిసోడియా తెలిపారు.

దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి, బసవపాలెం గ్రామాలను సందర్శించామని, ఎఫ్‌సీఓ, పాత అంగల్, 22 ఏ జాబితాలను పరిశీలించామని చెప్పారు. పలు రికార్డుల్లో, భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను గుర్తించామని వాటిని సరిచేయాలని ఆదేశాల్న ఇచ్చామన్నారు.

జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడం జరిగిందని, దానిలో 191 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం ఫ్రీహోల్డ్ జరిగిందా లేదా?, రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా? లేదా అన్నది కూడా పరిశీలన జరుగుతోందని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజలనుంచి సుమారు 80 వినతులను స్వీకరించామని, వాటన్నిటినీ పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని సిసోడియా తెలిపారు.

అంతకుముందు తహసీల్దార్ల సమీక్షలో మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ల పథకం క్రింద కేటాయించిన భూముల వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో సమర్పించాలని సిసోడియా ఆదేశించారు. ఈ పథకం క్రింద మొత్తం ఎంత భూమి కేటాయించారు. అందులో ఎంత ప్రభుత్వ భూమి, ఎంత డి పట్టా భూమి, ఎంత భూమిని కొనుగోలు చేసారు, ఎంత డబ్బు పరిహారంగా చెల్లించారు, ఇళ్ల కోసం కేటాయించంగా ఎంత భూమి మిగిలింది, లబ్దిదారుల అర్హత వివరాలతో సహా నిర్దేశిత ప్రొఫార్మాలో రెవెన్యూ సదస్సుల లోపల సమర్పించాలని



సూచించారు.

గత 5 ఏళ్లలో 22 ఏ క్రింద నోటిఫై చేసిన భూముల వివరాలను, వెబ్లాండ్ మ్యుటేషన్ సేవల రిపోర్టును మండల వారీగా పరిశీలించారు. రీ సర్వే అంశాల పై తహసీల్దార్లతో చర్చించారు. 20 ఏళ్ల క్రితం వరకు ఫ్రీ హోల్డ్లో ఉన్న భూములను వెరిఫికేషన్ చేయవలసి ఉంటుందని అన్నారు. జిల్లాలో అసైన్డ్ భూముల వివరాలను, రైతుల కోసం, ఇళ్ల కోసం కేటాయించిన వాటి వివరాలను వేర్వేరుగా తహసీల్దార్లు నివేదికలు ఇవ్వాలని తెలిపారు.

తహసిల్దార్ కార్యాలయాల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు: సబ్ రిజిస్ట్రార్ రికార్డులలో ఉన్న వివరాలు తహసీల్దార్ రికార్డులలో ఉన్న వివరాలు ఒకటే ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో రికార్డులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.


ఆయా కార్యాలయాలకు అగ్నిప్రమాదాల నుంచి రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన భద్రత వ్యవస్థను ఏర్పరిచేందుకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో కార్యాలయాల వద్ద వాచ్ మెన్‌లను నియమించాలన్నారు.

రెవెన్యూ కార్యాలయాల్లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన భద్రత చర్యలను తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాల వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పోలీస్ శాఖ వారితో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## ఏపీలో రిలయన్స్ ఆధ్వర్యంలో

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యూనివర్శిటీ

(వీరభద్రరావు)




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో దేశంలో తొలి సారిగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు కానుంది. దేశంలోనే ప్రైవేటు యూనివర్శిటీల్లో నెంబర్ వన్‌గా ఉన్న ఎస్ఆర్ఎంతో కలిసి రిలయన్స్ ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సంబంధించిన పనులు ప్రారంభ మైనట్లుగా తెలుస్తోంది. లాంఛనాలు అన్నీ పూర్తి చేసిన తర్వాత యూనివర్శిటీ ప్రకటన ఉండే అవకాశం ఉంది.

ఎస్ఆర్ఎం ఇప్పటికే అమరావతిలో అతి పెద్ద క్యాంపస్ నిర్వహిస్తోంది. గత ఐదేళ్లలో విస్తరణ ప్రణాళికలు నెమ్మదిగా సాగుతున్నాయి. ప్రభుత్వం మారడంతో పూర్తి స్థాయిలో ఊపందుకోనున్నాయి. ఇటీవల ఎస్ఆర్ఎం ఛైర్మన్‌తో పాటు ఆ యూని వర్శిటీ బృందం చంద్రబాబుతో సమావేశం అయింది. ఈ సంద ర్భంగా ఏఐ యూనివర్శిటీ ప్రస్తావన వచ్చింది.

ఇలాంటి యూనివర్శిటీని నిర్వహణకు.. ఓ కార్పొరేట్ కంపెనీ అండ మంచిదన్న అభిప్రాయానికి రావడంతో, రిలయన్స్ తో చర్చించినట్లుగా తెలుస్తోంది. భవిష్యత్ లో ఏఐదే ప్రముఖ పాత్ర. మానవ వనరులను తర్వాతి తరం అవసరాలకు అనుగుణంగా తయారు చేసుకోవడంలో ఏఐ విజ్ఞానానిది కీలక పాత్ర. వచ్చే ఇన్నో వేషన్లన్నీ ఏఐ కేంద్రంగానే ఉంటాయి. అందుకే ఈ యూనివర్శిటీ గేమ్ ఛేంజర్‌గా మారుతుందన్న అంచనాలు ఉన్నాయి.

# అన్న క్యాంటీన్లపై నిరంతర పర్యవేక్షణ అవసరం

- నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ, మహానాడు:** అన్న క్యాంటీన్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన శనివారం సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహిం చారు. నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 11 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన 11 నోడల్ ఆఫీసర్లను, 11 పరిశీలన ఆఫీసర్లు పర్యవేక్షిస్తుండాలని సూచించారు. వసతులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఎటువంటి సమస్య ఉత్పన్నమైనా వెంటనే సంబంధిత శాఖలకు తెలియపరచాలని, సమస్యను తెలిపిన వెంటనే ఆయా శాఖాధి పతులు 15 నిమిషాల్లో పరిష్కరించాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు.

ఆహారంలో నాణ్యత, ఇస్తున్న టోకెన్లు, క్యాంటీన్‌లలో ప్రజలకు కల్పించిన సదుపాయాలను గమనించాలని, సమ స్యలు ఉంటే వెంటనే తెలియపరచాలన్నారు.



# నరసరావుపేటలో కొవ్వొత్తుల ర్యాలీ, నిరసన ప్రదర్శన

**నరసరావుపేట, మహానాడు:** పల్నాడు జిల్లా, నరసరావుపేటలో కోల్‌కతాలో డాక్టర్‌పై జరిగిన హత్యాచారాన్ని ఖండిస్తూ మహిళలు, డాక్టర్లు శనివారం కొవ్వొత్తుల ర్యాలీ, నిరసన ప్రదర్శన చేశారు. పల్నాడు బస్టాండు వద్ద గల అన్నా క్యాంటీన్ దగ్గర నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆర్డీవో సరోజిని రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.



7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 18, ఆగస్టు 2024






## వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో ఘనంగా జరిగిన 23వ వార్షికోత్సవ సంబరాలు

భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుతో పాటు జిల్లా ప్రజాప్రతినిధులతో కలసి కార్యక్రమంలో పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**గట్టు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు...**

మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య తో కలిసి గట్టు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు ప్రభుత్వ సలహాదారులు ఆదిత్య నాథ్, స్థానిక ఎమ్మెల్యే ఉన్నారు...



**జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. రాష్ట్రానికి పెట్టుబడులతో విజయవంతంగా అమెరికా,కొరియా పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్**




**మడకశిర నియోజకవర్గ కేంద్రంలోని వాల్మీకి సేవా సంఘం మరియు వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శాసనసభ్యులు గౌరవ పార్లమెంట్ సభ్యులుకు నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి**

## బాబ్లీ ప్రాజెక్ట్ ధర్నా కేసులో నేడు మహారాష్ట్ర లోని బిలోలి కోర్టుకు హాజరైన మాజీ మంత్రి దేవినేని ఉమా


2010 నాటి బాబ్లీ ప్రాజెక్టు కేసులో మహారాష్ట్ర లోని ధర్మాబాద్ కోర్టు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు గారు సహా 16 మందికి గతంలోనే నోటీసులు ఇచ్చింది. విచారణలో భాగంగా మాజీ మంత్రి



ఉమాతో పాటు కోర్టుకు హాజరైన తెలంగాణ ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, హనుమంత్ షిండే..




**కరీంనగర్ - శంకరపట్నం మండలం కేంద్రంలో రుణమాఫీ జరగలేదని ఇండియన్ బ్యాంక్ ఎదుట ధర్నాకు దిగిన రైతులు.**




## తుంగభద్ర 'నాయుడు'

కన్నడ మీడియాలో.. మన పెద్దాయన బాహుబలి కన్నయ్య నాయుడి గురించే.. దిగ్విజయంగా తుంగభద్ర డ్యాముకు స్టాప్ లాక్ క్లస్టర్ గేట్లు పెట్టించిన సాహసవంతుడు, అనుభవజ్ఞులు అంటూ..

అన్నట్లు ఈ నాయుడిది కూడా "చిత్తూరు" అంట.



**ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం.**

**ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్, మెట్రో కనెక్టివిటీపై చర్చ.**

**హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అధికారులు.**

## మాచర్ల మున్సిపల్ చైర్మన్ ఏసోబు రాజీనామా

మాచర్ల,మహానాడు:

మాచర్ల పురపాలక సంఘ చైర్మన్ మాచర్ల ఏసోబు శనివారం రాజీనామా



చేశారు. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తన రాజీనామా లేఖను టౌన్ ప్లానింగ్ అధికారికి అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

గుంటూరు, మహానాడు:

గుంటూరు జిల్లా, తెనాలి శివారు వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. కారు అదుపుతప్పి బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. పెద కాకానికి చెందిన దుర్గాప్రసాద్





ఏడాది కిందట కొత్త కారు కొనుగోలు చేసి బాడుగకు తిప్పుతుండేవాడు. ఈ క్రమంలో గత రాత్రి గుంటూరు నుండి వెల్లటూరుకు బాడుగకు వచ్చాడు. ప్రయాణికులను దింపి తిరిగి వెళ్లే క్రమంలో వెల్లటూరు కు చెందిన గుంటూరు వెంకటేశ్వరరావు(50)ను ఎక్కించుకున్నాడు. వీరు ప్రయాణిస్తున్న కారు పెదరావూరు గ్రామ శివారుకు చేరుకోగానే అదుపుతప్పి రోడ్డు వెంబడి ఉన్న గోడకు ఢీకొట్టింది. దీంతో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## రేవంత్ చివరి ప్రస్థానం బీజేపీనే

- సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మహానాడు:



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటే ఎందుకు భయమో.. దానికి అసలు కారణాన్ని రేవంత్ రెడ్డి ఈ మధ్యనే, తన సన్నిహితులు వద్ద బయట పెట్టుకున్నారు. రేవంత్ రెడ్డి తదుపరి రాజకీయ మజిలీ బీజేపీనే. త్వరలోనే రేవంత్ రెడ్డి బీజేపీలో తన బృందంతో చేరడం ఖాయం నేను పుట్టింది బీజేపీలోనే.. చివరికి బీజేపీలోనే తన రాజకీయ ప్రస్థానం ముగుస్తుందని ప్రధానమంత్రికి, అమిత్ షాలకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నేను కాషాయ జెండాతోనే ఏబీవీపీలో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాను. అదే జెండా కప్పుకొని చనిపోతానని మోడీతో చెప్పింది వాస్తవమా కాదా రేవంత్ చెప్పాలి? ఈ అంశంలో రేవంత్ ప్రజలకు క్లారిటీ ఇవ్వాలి.

### పోలవరం డయాఫ్రం వాల్

## మళ్లీ మేఘాకే

- కేంద్ర, రాష్ట్రాల తాజా నిర్ణయం!
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ఢిల్లీ,మహానాడు:

డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను పాత కాంట్రాక్టు సంస్థ మేఘాకే అప్పగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక అభిప్రాయానికి వచ్చాయి. శుక్రవారం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు జరిపిన



భేటీలో దీనిపై చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది.


మేఘా సంస్థ 2022 నాటి ధరల ప్రకారమే 73వేల క్యూబిక్ మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణానికి సిద్ధంగా ఉండడంతో ప్రభుత్వంపై అదనపు భారం పడదని, దీంతోపాటు కొత్తగా టెండర్లు పిలిచి కొత్తవారిని ఎంపిక చేసేందుకు పట్టే సమయాన్ని ఆదా చేయొచ్చని నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై తుది నిర్ణయం తీసుకొని మేఘాకే పనులు అప్పగించే అవకాశం ఉన్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు మార్గాలు, అందుకు కేంద్రప్రభుత్వ పరంగా కావాల్సిన సాయం గురించి చంద్రబాబు కేంద్రంతో చర్చించారు.

ఈ సమావేశంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణంపై స్పష్టత వచ్చినట్లేనని ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.

## దేశంలో మంకీపాక్స్ కేసులు లేవు

- కేంద్ర మంత్రి జేపీ నడ్డా

ఢిల్లీ,మహానాడు:



మంకీపాక్స్‌పై డబ్ల్యూహెచ్ఓ జారీ చేసిన హెచ్చరికపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సమీక్ష నిర్వహించారు. దేశంలో ఇప్పటికైతే మంకీపాక్స్ కేసులు లేవని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ ఏడాది మార్చిలో నమోదైన చివరి కేసుతో కలుపుకొని దేశంలో 30 కేసులు నమోదైనట్టు వెల్లడిం చారు. వైరస్ వ్యాపించకుండా ఎయిర్‌పోర్ట్స్, సీపోర్టులలో పరీక్షలు, నిర్ధారణ, ఐసోలేషన్, చికిత్స ఏర్పాట్లు వేగవంతం చేయాలని ఆదేశించారు.



**జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన HUDCO(Housing and Urban Development Corporation Limited) చైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠ, ఇతర ప్రతినిధులు**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 18, ఆగస్టు 2024







జర్నలిస్ట్ రక్షాబంధన్‌ను ఈ రోజు పలు మీడియా సంస్థల్లో నిర్వహించడం జరిగింది. టైమ్స్ నౌ, రిపబ్లిక్, ఆంధ్రజ్యోతి, హెచ్ఎంటీవీల్లో మన ప్రాంత సహ కార్యవాహ మల్లికార్జున్‌జీ.. పొలిటికల్ వాయిస్, సచివాలయం మీడియా పాయింట్, రిథమ్‌లలో ప్రాంత ప్రచార ప్రముఖ్ కట్టా రాజ్‌గోపాల్‌జీ, స్వయం సేవకులు విశ్వనాథ్‌జీ, సురేష్, అనిల్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

– ఈ సారి మొదటిసారిగా రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయం మీడియా పాయింట్‌లో రక్షాబంధన్‌ను నిర్వహించుకోవడం విశేషం.









## నెల్లూరు జిల్లాలో ఉప రాష్ట్రపతి పర్యటన

**రేణిగుంట, మహానాడు:**

నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం, స్వర్ణ భారత ట్రస్ట్ 23వ వార్షికోత్సవానికి శనివారం భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మధ్యాహ్నం 2.08 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, 2.22 గంటలకు తిరుగు ప్రయాణమయ్యారు. ఉప రాష్ట్రపతి దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా నామినేట్ అయిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సాదర వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా మంత్రి వేంకటేశ్వర స్వామి ప్రతిమను భారత ఉప రాష్ట్రపతి కి బహూకరించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్ మీనా, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్.పి సుబ్బరాయుడు తదితర అధికారులు ఉప రాష్ట్రపతి దంపతులకు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## ఇద్దరు టీచర్ల మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది...





**అమరావతి, మహానాడు:**

మన్యం జిల్లాలో సరాయివలస వద్ద వాగు ఉద్ధృతికి కొట్టుకుపోయి ఇద్దరు టీచర్లు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మృతులకు కన్నీటి నివాళులు అర్పిస్తు న్నాను. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.



## వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి ఆళ్ళ నాని రాజీనామా!



**ఏలూరు, మహానాడు:**

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్ళ నాని వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ... తొలుత ఏలూరు జిల్లా అధ్యక్ష, ఇన్‌చార్జి పదవులకు ఇటీవల రాజీనామా చేశా.. అప్పుడు నేను పార్టీకి రాజీనామా చేయలేదు.. నా వ్యక్తిగత కారణాల వల్ల ఇప్పుడు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నాను..

నిన్న జరిగిన పార్టీ కార్యాలయం కూల్చివేత విషయంలో కూడా ఎవరూ అపోహలు పడవద్దు.. ఆ పార్టీ కార్యాలయం ఎవరైతే లీజుకు ఇచ్చారో అతను అమెరికాలో ఉంటారు.. రవిచంద్ర అని మా మిత్రుడు. రాజకీయ పార్టీకి కార్యాలయం అంటే ఎవరూ ముందుకు రారు.. కానీ నా అభ్యర్థన మేరకు రెండేళ్ళ లీజు కోసం 2017 లో ఆ స్థలం తీసుకున్నాం.. ఆ తర్వాత దాంట్లోనే తాత్కాలిక నిర్మాణాలు చేపట్టాం. కానీ, గత ఏడాదిగా ఆ స్థలం తిరిగి ఇవ్వాలని, దాన్ని డెవలప్మెంట్ కి ఇచ్చుకుంటా అని స్థల యజమాని కోరారు. ఆ విషయం గత ఏడాది రీజినల్ కో– ఆర్డినేటర్ మిథున్ రెడ్డికి చెప్పాం. ఆయన ఎన్నికలకు మూడు నెలల ముందే ఆ స్థలం యజ మానికి ఇచ్చేయాలని చెప్పారు. కానీ ఎన్నికల వేళ కార్యా లయం తీసివేయడం మంచి విధానం కాదని సమయం తీసుకున్నాం.


15 రోజుల క్రితమే స్థలాన్ని యజమానికి అప్పగించమని పార్టీ నాయకులు నిర్ణయించారు... ఈ నెల ఒకటోతేదీన ఆ స్థలాన్ని అప్పగించాం. 15వ తేదీ కార్యక్రమ నిర్వహణ కోసం స్థల యజమాని అనుమతి తీసుకుని కార్యక్రమాన్ని చేపట్టాం. అనంతరం ఆగస్టు 16 వ తేదీన స్థలాన్ని స్థల యజమాని పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకున్నారు.. ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు.. ప్రజలు, నాయకులు గమనించాలని కోరుతున్నాను. గెలుపు, ఓటములకు అతీతంగా ఏలూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను.. నా రాజీనామా కేవలం నా వ్యక్తిగతం మాత్రమే... ఇకపై వ్యక్తిగా అందరికీ అందుబాటులో ఉంటా..

# సమస్యలు పరిష్కరించడమే టీడీపీ లక్ష్యం

- **అర్జీలు పారదర్శకంగా ఉంటే వెంటనే న్యాయం**
- **గ్రీవెన్స్‌లో పార్టీ నేతలు అర్జీల స్వీకరణ**

**మంగళగిరి, మహానాడు:**

ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని.. వినతులతో వస్తున్న అర్జీదారులను సాదరంగా ఆహ్వానించి వారి నుండి వినతులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని.. పారదర్శకంగా ఉన్న అర్జీలకు వెంటనే న్యాయం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నేతలు పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, ఎమ్మెల్సీ అశోక్ బాబు,



బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వినతులు స్వీకరించారు. టీడీపీ అధినేత ఢిల్లీకి వెళ్ళడంతో ముఖ్యమంత్రికి అర్జీలను అందించేందుకు వచ్చిన వినతిదారుల నుండి వీరు అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలపై వెంటనే సంబంధిత అధికారులను ఫోన్లు చేసి అర్జీల పరిష్కరానికి కృషి చేసినట్టు వారు తెలిపారు.

గత ప్రభుత్వంలో ఇటువంటి జవాబుదారితనం లేదని, జగన్ పార్టీ అయితేనే పోలీసు స్టేషన్‌ల్లో నాడు పని జరిగేద న్నారు. నేడు ఏ పార్టీ వారు వచ్చినా వారి సమస్యల పరిష్కారా నికి తాము కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా సుభిక్షంగా ఉండాలని... రాష్ట్రం సర్వతోముఖాభి వృద్ధి చెందాలన్నదే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య లక్ష్యమని వర్ల రామయ్య తెలిపారు. అందులో భాగంగానే ఉదయం నుండి మంత్రులు, నేతలు సాయంత్రం వరకు టీడీపీ ప్రధాన కార్యలయంలో అర్జీదారులకు అందు బాటులో ఉంటున్నామని తెలిపారు.

వివిధ అర్జీలను ఆయా శాఖలకు, మంత్రులకు పంపుతున్నట్టు చెప్పారు. ప్రజలకు జవాబుదారిగా పనిచేసే ప్రభుత్వం తమదన్నారు.. ప్రజల సమస్యను తమ సమస్యగా భావించి పనిచేసే ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమన్నారు. గ్రీవెన్స్ సెల్ పెట్టినప్పటి నుండి వినతులతో వస్తున్న అర్జీదారులకు ఇది టీడీపీ పార్టీ కార్యాలయం కాదని ఒక దేవాలయమని అర్జీదారులు భావిస్తున్నట్టు వర్ల రామయ్య తెలిపారు. అలాంటి గొప్ప కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేసినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

వెస్ట్ బెంగాల్ లో చోటుచేసుకున్న దుర్ఘటన రాష్ట్రంలో జరగకుండా మహిళలకు, మహిళా డాక్టర్ల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వైద్య శాఖ మంత్రి, హెూంమంత్రికి ఆదేశాలిచ్చారన్నారు. రాష్ట్రంలో మహిళలు అర్ధరాత్రి కూడా స్వేచ్ఛగా తిరగేలా చర్యలు తీసుకొంటామన్నారు.

- వైసీపీ నేతల అరాచకాలు భూ కబ్జాలను అడ్డుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తమపై అక్రమ కేసులు పెట్టించి రౌడీ షీట్ ఓపెన్ చేయించాడని.. నాడు వైసీపీ నేతల దాడులు తట్టుకోలేక చాలా మంది టీడీపీ కార్యకర్తలు ఊరు విడిచి పారిపోయారని.. నేడు మళ్లీ టీడీపీ అధికారంలోకి రావడంతో ఒక్కొక్కరు సొంత ఊరికి తిరిగి వెళుతున్నారని, వైసీపీ నేతలు ప్రోద్భలంతో అక్రమంగా పెట్టిన రౌడీ షీట్ ను తొలగించాలని తిరుపతి జిల్లా, తిరుపతి మండలం శెట్టిపల్లి పంచాయతీకి చెందిన జంపాల గోపి, ఇర్ల గౌతమ్ లు నేతలకు విజ్ఞప్తి చేశారు.
- నూజివీడు మండలం సిద్దార్ధనగర్ గ్రామానికి చెందిన యాదాల శ్రీనివాస్ విజ్ఞప్తి చేస్తూ.. 2018 –2019 లో సీసీ రోడ్ల వర్క్ ను తాను చేస్తే దానికి రావాల్సిన రూ. 44,48,000లను తనకు తెలియకుండా వైసీపీ నేతలు ఆ పనిని తాము చేశామని అధికారులతో కలిసి అక్రమంగా తనకు రావాల్సిన డబ్బులను కొట్టేశారన్నారు. ప్రభుత్వాన్ని



మోసం చేసి డబ్బులు కొట్టేసిన అధికారులు, వైసీపీ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అతను విజ్ఞప్తి చేశారు.
- కృష్ణా జిల్లా గూడూరు మండలం కలపటం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ... చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేసిన వైసీపీ నాయకులు అయినాల నాగేశ్వరరావు, దేవనాగ శ్రీనివాసరావు, మణికంఠ లు తనపై కక్ష గటి గ్రామంలో సీసీ రోడ్ల కోసం చేసిన వర్క్ పనులకు డబ్బులు రాకుండా అడ్డుకున్నారని... తనను చంపడానికి కారుతో గుద్దారని.. తన ఇంటిని ధ్వంసం చేయడానికి జేసీబీతో వచ్చారని... అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని... తనకు రావాల్సిన వర్క్ బిల్లులు రూ. 40 లక్షలతో పాటు తనపై దాడి చేసిన వైసీపీ నేతలను కఠినంగా శిక్షించాలని వేడుకున్నారు.



- తాను కాళ్లులేని దివ్యాంగుడినని. తన తల్లిదండ్రులకు ప్రభుత్వం కేటాయించిన భూమిని వారి మరణాంతరం గ్రామంలో కొంతమంది కబ్జా చేసి తప్పుడు ధ్రువపత్రాలతో ఆక్రమించుకొన్నారని.. ఈ భూ ఆక్రమణపై అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏంపేడుకు చెందిన డబ్బా వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.
- నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలం కొండ సముద్రం గ్రామానికి చెందిన ఘట్టమనేని శ్రీనివాసులు విజ్ఞప్తిచేస్తూ.. తమ కుటుంబం టీడీపీ పార్టీలో ఉండటంతో తమ కుటుంబంపై వైసీపీ నేతలు కక్ష గట్టి అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని.. అక్రమ కేసుల వలన తన కుమారుడుపై చదువులకు వెళ్లడానికి ఇబ్బందిగా మారిందని.. వైసీపీ నేతలు పెట్టిన అక్రమ కేసులు తొలగించి.. తన బిడ్డపై చదువులకు విదేశాలకు వెళ్ళడానికి సహకరించాలని గ్రీవెన్స్‌లో శ్రీనివాసులు కోరారు.
- అంబులెన్స్ సేవకులుగా పనిచేస్తున్న తమకు గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని.. 2020 అరవింద సంస్థతో జరిపిన అగ్రిమెంటులో తమ జీతభత్యాల స్లాబ్ సిస్టమ్ అనేది అమలు పేరుతో మోసం చేశారని... వైసీపీ తీసుకువచ్చిన స్లాబ్ సిస్టమ్ పూర్తిగా రద్దు చేసి తమకు న్యాయం చేయాలని వారు గ్రీవెన్స్ అర్జీని అందించారు.
- ఏపీలోని అన్ని జిల్లాల్లో గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న టైమ్ స్కేల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని.. టైం స్కేల్ ఉద్యోగుల మేలు కోసం 2018 లో చంద్రబాబు జి.వో నెంబ్ 142 ను తీసుకొస్తే అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదని.. మూడేళ్ళ పాటు జీతాలు లేకుండా పనిచేయించుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ సమస్యలను పరిష్కరించాలని గ్రీవెన్స్ లో అర్జీలను అందించారు.
- తిరుపతి జిల్లా కె.వి.బి.పురం మండలం దిగువ పుత్తూర్ గ్రామానికి చెందిన పాఠశాల స్థలాన్ని పలువురు ఆక్రమించుకొంటున్నారని... పాఠశాలకు ప్రహరీ నిర్మించి పాఠశాల స్థలాన్ని కాపాడాలని.. అంతే కాకుండా తమ ఊరిలో అంగన్ వాడీ భవనం శిథిలావస్థకు చేరిందని నూతన అంగన్ వాడీ భవనాన్ని మూంజూరు చేయాలని ఆ గ్రామస్తులు నేడు గ్రీవెన్స్ లో కోరారు.
- 1920 నుండి 2014 ఆగస్టు వరకు జరిగిన రిజిస్ట్రేషన్లు 2014 లో కాంగ్రెస్ నిలిపేసిందని.. ఆ భూముల సమస్య పరిష్కారానికి గతంలో టీడీపీ ప్రభుత్వం చొరవ చూపిందని దానికోసం అసెంబ్లీలో చట్టం చేసి రాష్ట్రపతికి పంపించారని... తరువాత వచ్చిన వైసీపీ దాన్ని పట్టించుకోలేదని... దాంతో సింగరాయకొండ, సోమరాజుపల్లెల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఆ భూములకు యథావిధిగా రిజిస్ట్రేషన్ లు చేసుకొనే అవకాశం కల్పించాలని ఆ గ్రామాల ప్రజలు కోరారు.
- గత ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు తరిమికొట్టి నిరుద్యోగులకు ఉద్యోగం లేకుండా చేయడంతో నేడు ఉద్యోగాల కోసం వినతులు పట్టుకుని గ్రీవెన్స్‌కు యువకులు పోటెత్తారు. తాము దివ్యాంగులమైనా తమకు గత ప్రభుత్వంలో పింఛన్ ఇవ్వలేదని.. తమ అర్హతను గుర్తించి పింఛన్ మంజూరు చేయాలని దివ్యాంగులు అభ్యర్థించారు. తాము నిరుపేదలమైనా కూడా తమకు గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించలేదని, ఉండటానికి ఇళ్లు కూడా లేదని.. తమకు ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని మరి కొంతమంది పేదలు వాపోయారు. రేషన్ కార్డు సమస్యలు.. భూ ఆన్‌లైన్ సమస్యలు, సీఎంఆర్ ఎఫ్ కోసం వచ్చిన వినతులు ఇలా... అనేక అర్జీలను గ్రీవెన్స్‌లో నాయకులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 18, ఆగస్టు 2024



## ప్రభాస్, హను రాఘవపూడి కాంబో ప్రారంభం

సలార్, కల్కి 2898 ఎడి లాంటి వరుస బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌లతో ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తున్న రెబల్ స్టార్ ప్రభాస్ న్యూ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు.

ఈ లార్జర్ దెన్ లైఫ్ మూవీకి క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్ ఫస్ట్ టైం చేతులు కలిపారు. ఈ కాంబినేషన్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రభాస్,హను హ్యూజ్ కొలాబరేషన్ మునుపెన్నడూ లేని గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.

డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమా కోసం1940 బ్యాక్ డ్రాప్ లో హిస్టారికల్, పవర్ ఫుల్ వారియర్ స్క్రిప్ట్ ని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తుండగా, ప్రముఖ స్టార్ యాక్టర్స్ మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్, వరల్డ్ క్లాస్ స్టాండర్డ్స్ తో ఈ మూవీ తెరకెక్కనుంది. మూవీ టీమ్ సమక్షంలో అత్యంత ఘనంగా ప్రారంభమైయింది. ప్రభాస్, ఇమాన్వి హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. సుదీప్ ఛటర్జీ ఐఎస్‌సి డీవోపీ కాగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.



## "తంగలాన్"ను తెలుగు ఆడియెన్స్ ఆదరిస్తారని ముందే చెప్పాను - విక్రమ్

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్" ఈ నెల 15న థియేటర్స్ లోకి వచ్చి బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా..నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. "తంగలాన్" సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో చియాన్ విక్రమ్ మాట్లాడుతూ - ప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ గారు, రైటర్స్ రాకేందు మౌళి, భాస్కరభట్ల గారు..మీరంతా మీ సొంత సినిమా గురించి మాట్లాడినంత ప్రేమగా "తంగలాన్" గురించి మాట్లాడారు. మీరు సినిమాను అంతగా ప్రేమించారు కాబట్టే అలా హార్ట్ ఫుల్ గా మాట్లాడగలిగారు. నా పాత్రకు డబ్బింగ్ చెప్పిన ఆర్సీఎం రాజు గారికి థ్యాంక్స్. సినిమాకు మీరు ఇస్తున్న రెస్పాన్స్ వీడియోలు చూస్తున్నప్పుడు మళ్లీ మళ్లీ చూడాలని అనిపిస్తున్నాయి. అంత సంతోషాన్ని కలిగిస్తున్నాయి. "తంగలాన్" రిలీజ్ కు ముందే నేను పా రంజిత్, జ్ఞానవేల్ గారికి చెప్పాను. ఇది తెలుగు ఆడియెన్స్ బాగా రిసీవ్ చేసుకునే సినిమా అవుతుందని ఎందుకంటే ఇది మట్టి మనుషుల కథ. ఇలాంటి కంటెంట్ డ్రివెన్ మూవీస్ ను తెలుగు ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు. నేను శివపుత్రుడు చేసినప్పుడు ఈ సినిమా తెలుగులో ఆదరణ పొందుతుందా అని సందేహం వెలిబుచ్చారు కానీ తెలుగులో శివపుత్రుడు ఘన విజయాన్ని అందుకుంది. నేను చెప్పినట్లే "తంగలాన్"కు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ప్రాంతంలో ప్రేక్షకులు ఎంతో ప్రేమను చూపిస్తున్నారు. నాతో ఇలాంటి స్పెషల్ మూవీ చేసినందుకు దర్శకుడు పా రంజిత్ కు థ్యాంక్స్ చెబుతున్నా. పా రంజిత్ కు నాపై ఎంతో నమ్మకం ఉంది. ఆయన నమ్మకం వల్లే నేను తంగలాన్ చేయగలిగాను. తంగలాన్ కు పార్ 2 చేయాలని నేను పా రంజిత్, జ్ఞానవేల్ గారు అనుకున్నాం. తప్పకుండా ఈ సినిమాకు సీక్వెల్ వస్తుంది. ఒక్కటి కాదు వంద సీక్వెల్స్ చేయాలని అనుకుంటున్నాం. ప్రొడ్యూసర్ జ్ఞానవేల్ కు తంగలాన్ పెద్ద హిట్ ఇచ్చింది. నెక్ట్ వచ్చే కంగువ రికార్డ్స్ బ్రేక్ చేసే మూవీ అవుతుంది. ఆయన మరో సినిమా కూడా రాబోతోంది. అది కూడా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. నేను తెలుగు స్టేట్స్‌లో ప్రమోషన్‌కు వెళ్లినప్పుడు నా సినిమాలన్నీ చూశామని ఆడియెన్స్ చెప్పారు అన్నారు.

## టాప్ టెక్నీషియన్స్‌తో శివన్న

కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్ 131వ మూవీ పూజా కార్యక్రమంతో ఘనంగా ప్రారంభమైయింది. కార్తీక్ అద్వైత్ దర్శకత్వం వహిస్తున్న ఈ హై-ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ కన్నడ తెలుగు బైలింగ్వల్ ఫిల్మ్ ని పద్మజ ఫిలింస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో భువనేశ్వరి పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, సుధీర్ పి నిర్మిస్తున్నారు. శివరాజ్ కుమార్‌ని పవర్ ఫుల్ క్యారెక్టర్ లో ప్రజెంట్ చేసే ఈ మూవీపై అభిమానులలో భారీ అంచనాలు వున్నాయి.

హై-బడ్జెట్ తో రూపొందనున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సామ్ సిఎస్ సంగీతం సమకూరుస్తున్నారు.



ఎ.జె శెట్టి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటింగ్ దీపు ఎస్ కుమార్, ఆర్ట్ డైరెక్టర్ రవి సంతే హక్లే.

## 'హరి హర వీర మల్లు' మహాలక్ష్మి అవతారంలో నిధి

కథానాయిక నిధి అగర్వాల్‌కి ప్రత్యేక పోస్టర్‌తో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 'హరి హర వీర మల్లు' చిత్ర బృందం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంతో సినీ ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని విధంగా అద్భుతమైన విజువల్ ఫీస్ట్ అందించేందుకు పవన్ కళ్యాణ్ సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు చేయని చారిత్రాత్మక యోధుడు పాత్రలో ఆయన కనిపించనున్నారు.

కొంత విరామం తర్వాత ఆగస్టు 14 నుంచి ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ తిరిగి ప్రారంభమైన విషయం విదితమే. ప్రస్తుతం యాక్షన్ దర్శకుడు స్టంట్ సిల్వ పర్యవేక్షణలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఇక ఇప్పుడు చిత్ర బృందం మరో అప్డేట్ ఇచ్చింది.

ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నిధి అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌తో శుభాకాంక్షలు తెలిపింది. పోస్టర్‌లో నిధి మహాలక్ష్మి దేవి అవతారంగా, బంగారు చీరలో, అద్భుతంగా కనిపిస్తున్న నగలతో మెరుస్తోంది. తనదైన అందంతో ఆమె మాయ చేసేలా కనిపిస్తోంది. అణగారిన వర్గాల కోసం పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడే ఒక యోధుడిగా ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ కనిపించనున్నారు.

యువ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు తీసుకొని, సినీ ప్రేమికులకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతిని అందించడానికి సిద్ధం అవుతున్నారు.

ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సంచలన నటుడు బాబీ డియోల్, లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్ సహా అనేక మంది ప్రముఖ నటీనటులు కూడా భాగమయ్యారు.



## 'మారుతి నగర్ సుబ్రమణ్యం' చూసి సుకుమార్ మాటలతో కాన్ఫిడెన్స్ వచ్చింది - దర్శకుడు లక్ష్మణ్ కార్య

క్రియేటివ్ జీనియస్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో విడుదల అవుతున్న సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'. రావు రమేష్ కథానాయకుడు. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ... అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి మరో జంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో నటించారు. ఆగస్టు 23న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు లక్ష్మణ్ కార్య మీడియాతో మాట్లాడారు. ఆ ఇంటర్వ్యూ... మాది తిరుపతి. స్నేహితుడికి యాక్టింగ్ అంటే ఇష్టం. అతని కోసం ఫోటో షూట్, షార్ట్ ఫిల్మ్ తీసేవాడిని. ఓంకార్ గారి 'జీనియస్' షో కోసం ఆడిషన్స్ విషయం తెలిసి నేను తీసిన షార్ట్ ఫిల్మ్, ఫోటోలతో ఫ్రెండ్, నేను హైదరాబాద్ వచ్చాం. నా స్నేహితుడు ఎంపిక అయ్యాడు. ఈ షార్ట్ ఫిలిమ్స్ ఎవరు తీశారని అడిగితే మా ఫ్రెండ్ నా గురించి చెప్పాడు. అలా 'జీనియస్'కు అతను నటుడిగా, నేను సహాయ దర్శకుడిగా చేరాం. ఆ తర్వాత ఊరు వెళ్లి గ్రాడ్యుయేషన్ (బీ ఫార్మ్ సి) పూర్తి చేశా. సినిమాల మీద ఆసక్తితో మళ్లీ హైదరాబాద్ వచ్చా. సినిమాటోగ్రాఫర్ శ్రీకాంత్ నరోజ్ దగ్గర సహాయకుడిగా చేరా. ఆయన సాయంతో 'ఆటో నగర్ సూర్య'కు దర్శకత్వ శాఖలో చేరాను. ఆ తర్వాత ఓ కథ రెడీ చేశా. అల్లు శిరీష్ గారికి చెప్పాను. ఆయనకు నచ్చింది. కానీ, 'శ్రీరస్తూ శుభమస్తు' మొదలు కావడంతో నా ప్రాజెక్ట్ పక్కకు వెళ్ళింది. అప్పుడు 'ఎందుకిలా' వెబ్ సిరీస్‌తో దర్శకుడిని అయ్యా. అందులో సుమంత్ అశ్విన్ గారు హీరో. ఆ సిరీస్ అయ్యాక ఆయన,



నిహారిక జంటగా 'హ్యాపీ వెడ్డింగ్' చేశా. దర్శకుడిగా 'మారుతి నగర్ సుబ్రమణ్యం' నా రెండో సినిమా. 'హ్యాపీ వెడ్డింగ్'లో ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఆర్నెల్లు పట్టింది. ఈ సారి తప్పు జరగకూడదని, ఎలాగైనా సక్సెస్ కొట్టాలని ముందు కథ, హీరో క్యారెక్టర్ రాసుకున్నా. అయితే, కరోనా రావడంతో అనుకోకుండా రెండేళ్లు ఖాళీగా ఉన్నాను. ఆ తర్వాత సినిమా స్టార్ట్ చేశాం. తబిత గారికి ప్రివ్యూ వేసినప్పుడు సుకుమార్ గారికి రావడం కుదరలేదు. అప్పుడే హార్డ్ డిస్క్ సుకుమార్ గారి ఇంటికి పంపించాను. ఖాళీగా ఉన్న సమయంలో చూడమని! ఆయనకు జ్వరం రావడంతో ఓ రోజు షూటింగ్ క్యాన్సిల్ అయ్యింది. ఆ రోజు పదకొండు గంటలకు తబిత గారు ఫోన్ చేశారు. ఇవాళ సుకుమార్ గారు సినిమా చూస్తారని! అప్పట్నుంచి ఆయన ఇంటికి రెండు మూడు కిలోమీటర్ల రేడియస్ లో తిరగడం మొదలు పెట్టా. రెండున్నర సమయంలో ఫోన్ వచ్చింది. రావు రమేష్ గారు అద్భుతంగా చేశారని, సినిమా బాగా తీశావని చెప్పారు. మొదట ఐదు నిమిషాలు తప్ప ఆ తర్వాత ఏం చెప్పారో నాకు గుర్తు లేదు. నేను ఆనందంలో తేలిపోయా. ఆయన మాటలు నాకు మరింత కాన్ఫిడెన్స్ ఇచ్చాయి. ఆగస్టు 23న ప్రేక్షకులు కూడా సినిమా చూసినప్పుడు అంతే ఆనందంగా నవ్వుతారని ఆశిస్తున్నాను.

## అభినయ విదుషీమణి ఋష్యేంద్రమణి

తొలితరంలో క్యారెక్టర్ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఋష్యేంద్రమణి గురించి ఈ తరంలో చాలామందికి తెలియదు. ఐదు దశాబ్దాల పాటు కొనసాగిన ఈమె నట జీవితంలో గుర్తుంచుకోదగ్గ పాత్రలు చాలా పోషించారు. ఎన్ ఏ టి, విజయా సంస్థల సినిమాలలో ఎక్కువగా నటించారు. కరుణ, ఆవేదన, భక్తిరసం పాత్రల అభినయంలో మంచి ప్రతిభను చూపారు.

జయసింహ లో యన్వీఆర్ సరసన, పాండురంగ మహాత్మ్యం లో దారితప్పిన కొడుకును దరిచేర్చే తల్లిగా, గులేబకావళి కథలో కొడుకుకి దూరమై ఆవేదన చెందే తల్లిగా, సీతారామ కళ్యాణం లో రావణుని తల్లిగా, శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ సత్యలో గాంధారి గా, మాయాబజార్ లో సుభద్రగా, మిస్సమ్మ లో ఎస్వీ ఆర్ సరసన హీరోయిన్లకు తల్లిగా, గుండమ్మ కథ లో ఎల్ విజయలక్ష్మి కి తల్లిగా, జగదేకవీరుని కథ లో మహారాణి గా, భామావిజయం లో వేశ్యమాత గా, శ్రీకృష్ణావతారం లో కుంతీదేవి గా, శ్రీకృష్ణార్జున యుద్ధంలో గంధర్వ రాజు గయుని భార్యగా, శ్రీకృష్ణ విజయం లో దేవకీదేవి గా.. ఇత్యాది పలురకాలు పాత్రలు పోషించి ఆనాటి ప్రేక్షకులను అలరించారు.

చాలా సాంఘిక చిత్రాల్లో కూడా ముఖ్య భూమికలు పోషించి మెప్పించారు. ఋష్యేంద్రమణి నటించిన చివరి



చిత్రం 1986లో వచ్చిన షిరిడీ సాయిబాబా మహత్యం. నాలుగు దక్షిణాది భాషల్లో సుమారు 150 చిత్రాల్లో నటించారు. ఒక్క సినిమా పత్ని లో (1942) కథానాయికగా నటించారు. ఉదాత్తమైన కరుణారస పాత్రల్లో బాగా రాణించారు.

విజయవాడ కు చెందిన ఈ నట విదుషీమణి ఋష్యేంద్రమణి 1917 జనవరి 1న జన్మించారు. తన 85వ ఏట వయోభారంతో 2002లో ఈరోజే.. ఆగస్టు 17న మరణించారు. 22వ వర్ధంతి సందర్భంగా నటి ఋష్యేంద్రమణి ని గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పిద్దాం.

**- గాదె లక్ష్మీ నరసింహా స్వామి (నాని)**
**విజయనగరం**

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144